# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 29, జూన్ 2025 | 16 పేజీలు






# పనులు సకాలంలో పూర్తి చేయాలి...

## స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

### భద్రకాళి బండ్ పై స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పరిశీలన

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : భద్రకాళి బండ్‌పై పూర్తయిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా భద్రకాళి బండ్ పై ఎబిసిడి జోన్ల వారీగా ఇప్పటికే పూర్తి చేసిన పనులను వాటి అంచనా వ్యయాలతో పాటు సమగ్ర వివరాలను కమిషనర్ ఇంజనీరింగ్ స్మార్ట్ సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొంది వాగు నుండి వచ్చే నాల తో పాటు పోతన జంక్షన్ ప్రాంతం నుండి వచ్చే 12 మోరీల నాలలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయా జోన్ లలో మిగిలిపోయిన ఎలక్ట్రికల్ సివిల్ పనులను కమిషనర్ పరిశీలించారు.

9వ పేజీలో...

# కొండా ఆరు పేజీల ఆత్మ కథ

- గాంధీ భవన్ లో ఆత్మ కథ తో వివరణ..
- కాంగ్రెస్ కు పెద్ద దిక్కు నేనే...
- లేఖలో అస్సలు ముచ్చట ప్రస్తావన మరచిన కొండా..
- డోర్నకల్ నుంచి హన్మకొండ వరకు అంతా నేనే అయి నడిపించా...
- నా సహకారం లేనిది ఎవరు గెలువలేదు...



2 లో..

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త, జూన్ 28

రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రసంగం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఏకంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ కొండ దంపతులపై దృష్టి పెట్టింది. వెంటనే టి పి సి సి ప్రెసిడెంట్ మహేష్

# కన్నతల్లిపై పెట్రోల్ పోసి కాల్చిన కసాయి కొడుకు



4వ పేజీలో...




# కొండా ఆరు పేజీల ఆత్మ కథ..

కుమార్ గౌడ్ కొండా తీరుపై ఒక ఎంక్వైరీ కమిటీని ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంక్వయిరీ కమిటీ నివేదిక సమర్పించడానికి బదులు ఏకంగా కొండ మురళి శనివారం భారీ ర్యాలీతో హైదరాబాదు గాంధీభవన్ కి వెళ్లారు. అక్కడ కొండ మురళి ఆయన 6 పేజీల ఆత్మకథను పార్టీ అదృష్టానికి సమర్పించారు. అందులో 6 పేజీల ఆత్మకథలు అంశాలను చూసి అవాక్కయ్యారు. తాను మాట్లాడిన తీరుపై స్పందించకుండా తనతోనే పూర్వ వరంగల్ జిల్లాల్లో కాంగ్రెస్ గెలిచింది అని చెప్పుకొచ్చారు.తన ప్రమేయం లేకుండా ఏ ఒక్క అభ్యర్థి గెలువలేదని చెప్పుకొచ్చారు.నాటి రాజశేఖర్ నుండి నేటి రేవంత్ రెడ్డి తన వ్యవహారం శైలి తెలుసన్నారు. తన సతీమణి సురేఖ చేతిలో బస్వారాజ్ సారయ్య ఓడిపోయా రని, నాయిని రాజేందర్ రెడ్డి పోటీ చేసే ముందు తనకు కలిసినట్టు వివరించారు. డోర్నకల్లు, మహబూబాద్, పాలకుర్తి, పరకాల, భూపాలపెల్లి, వరదన్నపేట, అందరు పోటీ చేసే ముందు తనను కలిసి ఆశీర్వాదాం తీసుకున్నారు అని వివరించారు.వరంగల్, మహబూబాద్ ఎంపీ స్థానాలు తన వల్లనే రిజర్వుడ్ కబడ్డాయాని చెప్పుకొచ్చారు.వరదన్నపేట లో దయాకర్ రావు ఉన్నప్పటికీ నుండి ఆ నియోజక వర్గం లో కొండా దంపతులకు పట్టు ఉన్నట్టు తెలిపారు.

భూపాల్ పల్లి లో తాను పోటీచేయాలి అనుకున్నదట ఒకే ఇంట్లో నుండి ఇద్దరు వద్దని గండ్ర సత్యనారాయణ కు వదిలి వేసినట్ల పేర్కొన్నాడు.మొత్తానికి వరంగల్ పూర్వ జిల్లలో తన ప్రమేయ లేకుండా ఎవరు గెలువలేదని ఆరు పేజీల ఆత్మకత లో పెర్కిన్నాడు.అస్సలు జరిగిన రచ్చ ఒకటి అయితే ఇచ్చిన వివరణ ఇంకొకటి. ఇదేమి విడ్డురమనీ అందరు ముక్కున వేలేసుకుంటున్నారు.

ఈ కొత్త మలుపు ఎవరికీ అంతు పట్టలేదు.. ఏది ఏమైనా కొండా రూటు సపరేట్ అనేది జిల్లా ప్రజలకు అర్థం అయ్యింది.

# పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**-ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి కృషి**

**-మంత్రి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానిక ఎంతో కృషి చేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను మరియు కళ్యాణ లక్ష్మి ్రృ , షాది ముబారక్ చెక్కుల అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ .శనివారం రోజున జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను మరియు కల్యాణ లక్ష్మి ్రృ షాదీ ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుగ్గారం మండలం కేంద్రంలో పోచమ్మ ఫంక్షన్ హాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ తో పాటు కల్యాణలక్ష్మి ్రృ చెక్కులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని వివరించారు. అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని, వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు 191 అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కల్యాణ లక్ష్మి ్రృ 17 చెక్కులు 1 7 లక్ష ఒకవైతొమ్మిది వందల తొంబై ఏడూ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ హౌసింగ్ పీడీ ప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

# మంథని అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

మంథని ప్రభాతవార్త:

మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐ.టి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూమంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు రూ.125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, రింగ్ రోడ్డు లో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి, రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకల పెరుగుతాయని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగుతుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు.మంథని పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హక్కులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ అడ్వైజరి కమిటీ సభ్యుడు, శశిభూషణ్ కాచే అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఆగని బెల్టు దందాలు

# తాగుడుకు బానిస అవుతున్న యువత

**-బెల్ట్ షాపులు ఆపేది లేదా?**

**-చూసి చూడనట్టుగా యంత్రాంగం**

ముస్తాబాద్, ప్రభాతవార్త:



పల్లెల్లో బెల్ట్షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మారుమూల గ్రామాల్లోనూ మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. బెల్ట్ షాపుల దందాపై అధికారులు ఉక్కు పాదం మోపుతామని చెబుతున్న పట్టించు కోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఆదాయంపైనే దృష్టి సారిస్తున్న సంబంధిత అధికారులు పెడదారి పడుతున్న యువముస్తాబాద్ లో, మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నా అధికారులు అరికట్టడం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో బెల్టుషాపుల జోరుతో గ్రామాల్లో జనం బేజారవుతున్నారు. విచ్చలవిడిగా సాగుతున్న మద్యం విక్రయాలతో పల్లెల్లో చిచ్చు రేపుతుంది. సాయంత్రం వేళల్లో తరచూ వివాదాలు, గొడవలు, ఇలా ప్రశాంతంగా ఉండాల్సి న పల్లెలు పట్టు తప్పుతున్నాయి. గతంలో ప్రభుత్వం బెల్టు షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. సంబంధిత అధికారులు సైతం చూసీచూడనట్టు వ్యవహరించడంతో యథేచ్ఛగా బెల్టు దందా కొనసాగుతోంది. ప్రస్తుతం కొందరు అదే వృత్తిగా భావించి బెల్టు దందాపైనే ఆదారపడి విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే బెల్టు షాపులను తొలగిస్తామని చెప్పింది. దీంతో ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల పరిధిలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామానికి 5 నుంచి 8 బెల్టు షాపులు ఉన్నట్లు స్థానికులు చెపుతున్నారు.మొత్తంగా 60 80 వరకు బెల్టు షాపులు ఉన్నట్టు తెలుస్తోంది. బెల్టు షాపులను కిరాణ, కూల్డ్రింక్స్ దుకాణాల పేరిట బెల్టు దందా కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

## వైన్స్ షాపుల నుంచి సరఫరా..

ఆయా గ్రామాల సమీపంలో గల వైన్స్ షాపుల నుంచి యథేచ్ఛగా సరఫరా చేసి దుకాణం మాటున అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. గ్రామాల్లో ఏ సమయంలోనైనా మద్యం లభించడంతో పాటు మందు బాబులకు సకల సౌకర్యాలు కల్పించడంతో అధిక ధరను కూడా లెక్కచేయకుండా మద్యం కొనుగోలు చేస్తూ సేవిస్తున్నారు. నిత్యం తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

## ఎనీ టైం మందు..

బెల్ట్ షాపులన్నీ ఎనీ టైం మందు అనే పద్ధతిలో నడుస్తున్నాయి. మద్యం దుకాణాలు మూసిన తరువాత తెల్లవారు జామున 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా మద్యం దొరుకుతోంది. మండల కేంద్రాలు, గ్రామాల్లో తలుపుతట్టి పలానా వాడిని వచ్చాను అంటే ఏ సమయంలోనైనా మద్యం ఇస్తున్నారు. ఇలా వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నా అధికారులు అడపాదడపా దాడులు చేసి కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం మామూలైందని విమర్శలు ఉన్నాయి. కాగా కొన్ని మండలంలో జనావాసాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో రచ్చే సాగుతుంది. అటుగా వెళ్తున్న మహిళలు, ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడతున్నారు. రాత్రి వేళల్లో మందు బాబుల ఆగడాలను భరించలేక పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందు బాబులు బహిరంగానే మూత్ర విసర్జన చేయడం వంటివి చేయడంతో అటుగా వెళ్తున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. బెల్టు షాపులు గ్రామాల్లో తొలగించేలా అధికారులు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వం సైతం ఈ దిశగా ఆలోచన చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త*

రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక పథకాలు కొనసాగిస్తుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం జాతీయ ఆహార భద్రత పోషణ మిషన్ ఆధ్వర్యంలో పప్పు దినుసుల విత్తనాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలలో భాగంగా రైతులకు రూపాయలు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా రైతు



భీమాతో పాటు సన్నధాన్యానికి క్వింటాకు 500 బోనస్ చెల్లిస్తుందని అదేవిధంగా రైతును రాజు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతు సంక్షేమం కోసమే పాటుపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఏ అనురాధ, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జేడీఏ రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, స్థానిక సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం అందించిన మెపా

*నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త*



అనారోగ్య బాధితునికి మెపా తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో శనివారం రూ.60వేల ఆర్థిక సహాయాన్ని ఆ సంఘం రాష్ట్ర కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ చేతుల మీదుగా అందించారు. ఇటీవల కాలంలో నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన రెవిన్యూ ఉద్యోగి అన్నెబోయిన రాజేష్‌ఖన్నా ముదిరాజ్ ఊపిరితిత్తుల జబ్బుతో ఇబ్బంది పడుతుండగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు 95 దాతలు స్పందించి రూ. 60వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ డబ్బును బాదితున్ని పరామర్శించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల రక్షణ కోసమే భద్రత కిట్ల పంపిణి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త*



రాష్ట్రంలో ఉన్న గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను పంపిణి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గీత వృత్తి ఎంతో ప్రమాదకరమైనదని గీత కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోవడం కోసం నిత్యం ప్రాణాలను చేతులో పెట్టుకొని తమ వృత్తి కొనసాగించడం వారి ధైర్య సాహసాలకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని నియోజకవర్గంలో ఉన్న గీత కార్మికుల ప్రయోజనాల కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఆరు మండలాలకు చెందిన 214 మంది గీత కార్మికులకు కిట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*నల్లబెల్లి, జూన్ 28, ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని చేపట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఇటీవల గృహ నిర్మాణ పథకానికి అర్హులైన లబ్ధిదారులకు నిర్మాణ పత్రాన్ని, ముగ్గుపోసే కార్యక్రమాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతిరెడ్డి లబ్ధిదారులకు మంజూరి పత్రాన్ని అందజేసి గృహ నిర్మాణాన్ని ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కళను నిజం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా నేడు మండలంలోని ప్రతి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా పేదవాళ్లను గుర్తించి మొదటి విడుత గృహ నిర్మాణ పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయమని మిగతా సమయాల్లో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను అమలు చేయాలి

*నల్లబెల్లి, జూన్ 28, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని ఎంసిపిఐ(యు) నల్లబెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను నమ్మి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కాని అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన ఒకటి, రెండు హామిలు తప్ప మిగిలిన ఎన్నికల హామీలు బడ్జెట్ లేదనే పేరుతో ఈ సంవత్సరం ఆరు నెలల కాలం నుండి కాలయాపన చేయడంలో ఆరితేరిన చేయి అన్నచందంగా ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా నిరుద్యోగ యువత పెన్షన్, నెలకు ఆటో కార్మికులకు 12000 ఇస్తామని హామిచ్చారని, వ్యవసాయ కార్మిక సంక్షేమం కోసం సంవత్సరంకు 15వేలు కౌలు రైతులకు ఇచ్చిన హామీలు, మహిళలకు నెలకు ఉచిత రూ.2500, హామీ అమలు చేయాలని అలాగే తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు ఇంటి స్థలాలతో పాటు నెలకు రూ.25వేల రూపాయల ఉద్యమ పెన్షన్, హామిని, జర్నలిస్టులకు ఇంటి స్థలము, మొదలగు హామీలను తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, సారయ్య, సాంబయ్య, ఏసోబు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు చికిత్సపొందుతు మృతి

*గార్ల, జూన్28 ప్రభాతవార్త:*

చిన్నతనంలోనే తల్లిదండ్రులు దూరమై ఒంటరి జీవితాన్ని భరించలేక మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు ఆసుపత్రిలో చిఇకత్స పొందుతు మృతిచెందిన విషాద సంఘటన మండలంలో జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని కొలిమికొట్టం బజారుకు చెందిన రుద్ర ప్రశాంత్(22) అనే యువకుడు చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడంతో అమ్మమ్మ కోట ఉపేంద్ర వద్ద ఉంటున్నాడు. గతయేడాది తోడుగా ఉన్నఅమ్మమ్మ కాస్తా మృతిచెందడంతో ఒంటరీ తనం భరించలేక హైదరాబాద్‌కి వెళ్ళి పనిచేసుకుంటు జీవితాన్ని గడుపుతున్నాడు. ఈనెల15న అమ్మమ్మ సంత్సరీకానికి గార్లకు రావడంతో కార్యక్రమంలో బంధువులు కానరాకపోవడంతో ఒంటరితనాన్ని భరించలేక మనస్థాపానికి గురై గడ్డిమందు సేవించగా గమనించిన తన స్నేహితులు వెంటనే మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు 27నరాత్రి మృతిచెందాడని మృతుడి అన్న రుద్ర జస్వంత్ ధరఖాస్తులో పెర్కోంటు పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై పెర్కొన్నారు.

## భూభారతిలోని లోపాలను సవరించాలి

*దుగ్గొండి, జూన్ 28, ప్రభాతవార్త*



భూభారతిలోని లోపాలను వెంటనే సవరించాలని ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంసిపిఐయు పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు కుటుంబ బాబురావు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో అవకతవకలు జరిగాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. భూభారతి చట్టంలోని లోపాలను తక్షణమే సవరించి పేద రైతులకు అండగా నిలువాలన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి కొమురయ్య, పేరబోయిన చేరాలు, సుధాకర్, ఐలోని, సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నల్లబెల్లి, జూన్ 28, ప్రభాతవార్త*



మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ శాసన సభ్యులు కంభంపాటి లక్ష్మారెడ్డి సోదరుడు కంభంపాటి సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్య పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి, ఎంపిటిసి, మాజీ సర్పంచ్, మండల యూత్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నవాబుపేట లో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ

### హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల, జూన్ 28 ప్రభాతవార్త;



మండలంలోని నవాబుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 సబ్ స్టేషన్ నిర్మాణానికి విద్యుత్ శాఖ అధికారులు శనివారం హద్దులు కేటాయించి, భూమి పూజ చేశారు. దీంతో గ్రామస్తులు తమ విద్యుత్తు సమస్యలు ఇకమీదట తొలిగిపోతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఎస్సీ మల్సూర్ నాయక్, డిప్యూటీ ఎస్సీ వెంకటేశం, డి ఈ ఓ పి, పాపిరెడ్డి, బి ఈ కాన్ సదానంద ం, ఈ ఈ సివిల్ వెంకట్ రామ్, ఏ డి ఈ సందీప్ పాటిల్, ఏ ఈ సివిల్ విజయ భాస్కర్, ఏ ఈ కాన్ సి విల్ శ్రీనివాస్, ఏ ఈ ఓ పి చిట్యాల డిపార్ట్మెంట్ స్టాఫ్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు కాళేశ్వరం విద్యార్థిని ఎంపిక

కాళేశ్వరం, జూన్ 28,ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటి శ్యామ్ ఓ ప్రకటనలో తెలిపారు, ఇటీవల భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొని రెండవ స్థానంలో నిలిచిన కాళేశ్వరం గ్రామానికి చెందిన కోల శాన్వి జులై ఒకటి నుండి హైదరాబాద్ హకింపేట్ లో జరగనున్న స్పోర్ట్స్ స్కూల్స్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు దళిత కులానికి చెందిన బాలిక రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కావడం పట్ల తోటి విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ దొరకాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బీజేపీలో చేరిక

కాటారం, జూన్ 28, ప్రభాతవార్త



కాటారం మండలం ఆదివారం పేట గ్రామ పంచాయతీ పరిధిలోని పరికిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముల్కల శ్రీనివాస్ బిజెపి పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే పరిస్థితి లేదని అన్నారు. దేశం లో నరేంద్ర మోడీ పరిపాలన నచ్చి బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షతుడు అయ్యి బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి బీజేపీ కండువా కప్పి జాయిన్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 మోసపూరిత వాగ్దానల్తో అధికారం లోకి వచ్చారని హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయింది అని ఐటీ పరిశ్రమల మంత్రి గా మంథని శాసనసభ్యులు ఉండి కూడా తన స్వంత మండలంలో ఒక పరిశ్రమ కూడా ఈ మండలం లోని యువత కోసం ఏర్పాటు చేయలేదని ఒకే కుటుంబం అధికారం మరియు పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాలు కాటారం మండలం లో గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు రఫీ, జిల్లెల శ్రీశైలం యాదవ్, ఎరుకల రాజయ్య, బండి రమేష్, అంజి, చల్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో సన్మానం

కాటారం, జూన్ 28, ప్రభాతవార్త



కాటారం డివిజన్ పరిధిలోని కాటారం,మహదేవపూర్,మల్హర్, మహాముత్తారం, పలిమెల మండలాల ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యప్ప స్వామి భక్తుడు "పెండ్యాల రంజీత్ కుమార్" (వి 6 న్యూస్) రిపోర్టర్ ను,అలాగే,కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనరల్ సెక్రటరీగా ఎన్నికైనా రామకృష్ణ మెడికల్, గారెపల్లి, షాప్ అధినేత పీచర రామకృష్ణారావుని..అయ్యప్ప స్వామి భక్తులు శనివారం శాలువలాతో ఘనంగా సన్మానం చేయడం జరిగిందన్నారు...అయ్యప్పస్వామి ఆలయం లో నిర్వహించిన సన్మానం కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా, ఆలయ చైర్మన్ బచ్చు ప్రకాష్,ఆలయ అర్చకులు గండూరి భాను ప్రసాద్ శర్మ, కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, గురుస్వాములు మద్ది నవీన్, పసుల రాంచందర్, కామిడి వెంకట్ రెడ్డి, లక్కకుల సంజీవ్ రావు, బొల్లం రాజబాబు, ఉప్పల గోవర్ధన్, వెన్నపురెడ్డి సురేష్ రెడ్డి, దారం నంద కిషోర్, రత్న చిన్న సమ్మిరెడ్డి, మేర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నతల్లిపై పెట్రోల్ పోసి కాల్చిన కసాయి కొడుకు

సంగెం, జూన్ 28, ప్రభాతవార్త



దైవ సృష్టి తర్వాత ప్రతి సృష్టి సృష్టించిన దేహంతో కూడిన మానవ సృష్టి అనేది మహోన్నతమైనది. ఈ దేహంలో నిమిడీకృతమై ఆత్మతో కలిసి ఉన్న ఈ దేహమే మానవ రూపంలో ఉండి సముద్రం కన్న అత్యంత ప్రమాదకరమైనటువంటి సంసార జీవనం అనే బండిని లాగుతున్న తల్లిదండ్రుల ద్వారా లార్వా లాంటి ఓ రూపంలోని ఆకృతికి మానవ రూపం దాల్చి నవ మాసాలు మోసి ఆ యొక్క రూపానికి ప్రాణం పోసి జన్మనిచ్చి ఈ మానవ లోకానికి ఆహ్వానించిన నేత ఆ తల్లి అయితే కంటికి కనిపించని ఓ అమృత బిందువును దేవతలాంటి తల్లి గర్భసముద్రంలోకి ఆస్వాదింప చేసిన పరమమూర్తి తండ్రి ఇలాంటి దైవ స్వరూపులైన తల్లిదండ్రులు తేజోత్సవమైన భూమండలంలో ప్రసవింప చేసిన కొడుకు, కూతుళ్లను తమ పిల్లల కోసం తల్లిదండ్రులు నిరంతర శ్రామికులుగా మారి సంసారమైన బరువైన బండిని తమ దేహంలో ఆత్మ ఉన్నంత వరకు లాగుతున్న మాతృదేవతలైన కన్నతల్లిదండ్రులను కుమారులు కూతుళ్లు కసాయిలుగా మారి వారిని మానసికంగా నానా హింసలు పెడుతూ అతి కిరాతకంగా నరికి చంపుతూ కిరోసిన్ పెట్రోల్ యాసిడ్ పోసి కాల్చి చంపుతున్న ఈ పాపపు కుండీలైన కలియుగంలో కాలజ్ఞాన స్వరూపుడు బ్రహ్మం గారు చెప్పినట్లు ఇలానే జరుగుతుందనేది వేద సత్యం. ఈ కోణంలోనే అత్యంత కిరాతకరమైన దారుణమైన సంఘటన వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా సంగెం మండల పోలీస్టేషన్ కూత వేటు పరిధిలో గల కుంటపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని వినోద(50) భర్త సాంబయ్య వీరికి కుమారుడు కూతురు కలరు వీరిద్దరికి వివాహం గావించారు. వీరికి ఉండబడే వ్యవసాయ భూమి సంగెం గీసుగొండ పరిధిలోని టెక్స్టైల్ పార్కులో భూమి కోల్పోగా అట్టి భూమికి ప్రభుత్వం కట్టిచ్చిన రూ.6లక్షలు నాకే ఇవ్వాలని తల్లిదండ్రులతో నిత్యం గొడవ పెట్టుకుంటూ ఉండేవాడు. ఈ గొడవ పెట్టుకునే తరుణంలో ఇంటి నుండి కుమారుడు సతీష్ భార్య భర్తలతో కలిసి గీసుగొండ మండలం గంగదేవిపల్లిలో కిరాయికి ఉంటున్నాడు. ఆరు లక్షల రూపాయల్లో కూతురికి మూడు లక్షలు, కుమారుడికి మూడు లక్షలు ఇవ్వడంతో కూతురికి మూడు లక్షలు ఇచ్చినారనే కోపంతో గంగదేవిపల్లిలో ఉంటున్న కుమారుడు సతీష్ గురువారం రాత్రి స్వగ్రామమైన కుంటపల్లి బైకుపై వచ్చి ఇంటిముందు ఆరు బయట తల్లిదండ్రులు నిద్రిస్తున్న క్రమంలో డబ్బుల గురించి తల్లిని లేపి గొడవ పడుతూ తమ వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను తల్లిపై పోసి అతి కిరాతకంగా పైశాచిక తత్వంతో అగ్గిపుల్లి గీకి నిప్పంటించాడు. నీవు చావు చావు అనుకుంటూ అక్కడి నుండి బైకుపై పారిపోయాడు. ఈ నేపథ్యంలో భర్త సాంబయ్య లేచి అరుపులు అరుస్తుండగా చుట్టు పక్కల ఇండ్ల వారు హుటాహుటిన వచ్చిన అంబులెన్స్ ద్వారా బాదితురాలిని ఎంజిఎంకు తరలించారు. ఎంజిఎంలో చికిత్స పొందుతున్న బాధితురాలు వినోద 80 శాతం కాలినట్లు వైద్యులు ధృవీకరించారు. బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంగెం ఎస్ఐ నరేష్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుని కోసం గలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన

గార్ల, జూన్28 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి.విమల ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్ రాజకుమారి అద్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్, అద్యాపకులతో కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటో అందించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు విరమణ అనేది చేస్తున్న ఉద్యోగానికే కాని జీవితానికి కాదని ఎన్నోఅంతరాలు, సమస్యలను తట్టుకుంటు ముందుకు వెళ్త తోటి ఉద్యోగులతో ఆత్మీయంగా మెదులుతు అంకితభావంతో పనిచేసి మంచి పేరుప్రఖ్యాతులు సంపాదించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి, ప్రముఖులు ఎడ్ల అప్పయ్య, మురళి తారకరామారావు, కళాశాల అద్యాపకులు జోగ్యానాయక్, వేముల రవీందర్, అడపాల ప్రసాదరావు, సత్యనారాయణ, గొడుగు సోమన్న, నాగేశ్వరావు, డాక్టర్ యు. శ్రీనివాస్, రాంబాబు, సుజాత, స్రవంతి, సంధ్య, విద్యార్థులు, తదితరులున్నారు.



## పాఠశాలల ఆకస్మిక తనిఖి చేసిన ఎంఇవో

పర్వతగిరి, జూన్ 28, ప్రభాతవార్త

పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంలో భాగంగా ముంజలకుంట తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. గత విద్యా సంవత్సరం ఇద్దరు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 11 మంది



విద్యార్థులు నూతనంగా ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ముంజలకుంటతండా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ప్రమీలని యంఈవో, కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌లు అభినందించారు. ఏకోపాధ్యాయ పాఠశాల అయినప్పటికి విద్యార్థుల నమోదు పెరిగినందున మరొక ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా పాఠశాలకు సర్దుబాటు చేసినట్టుగా విద్యాశాఖ అధికారి లింగారెడ్డి తెలిపారు.

# వైద్య అధికారులు సమన్వయంతో పనిచేయాలి

*జూన్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో పని చేస్తూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ .సంగీత సత్యనారాయణ సూచించారు. శనివారం ఉదయం హరిత కాకతీయ హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సీజనల్ వ్యాధులు మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపైసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లాల వారీగా నమోదవుతున్న మలేరియా డెంగ్యూ మరియు ఇతర వ్యాధుల వివరాలను సమీక్షి ంచారు. వరంగల్ డి ఎం హెచ్ ఓ, మరియు సంబంధిత అధికారులు ప్రతిరోజు ఎంజీఎం ఆస్పత్రిలో నమోదవుతున్న మలేరియా ,డెంగ్యూ పాజిటివ్ కేసుల వివరాలను ప్రతిరోజు ఆరు గంటల లోపు సంబంధిత జిల్లాల డిఎంహెచ్వో లకు అందించాలన్నారు . సమస్యాత్మకంగా గుర్తించిన ప్రదేశాలు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఏజెన్సీ ప్రాంత డిఎంహెచ్వోలు సికిల్ సెల్ అనీమియా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పుట్టబోయే సంతానానికి మళ్లీ



రాకుండా ఉండేలా చూడాలని,మేనరిక వివాహాలకు దూరంగా ఉండేలా అవగాహన కలిగించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య వరంగల్ డిఎం హెచ్ ఓ డాక్టర్ బి సాంబశివరావు ములుగు డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు, జనగామ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మల్లికార్జున్ ,మహబూబాబాద్ డిఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగంలో భాగము

*హసన్ పర్తి, జూన్ 28, ప్రభాతవార్త*

.ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజున నే ఆ ఉద్యోగికి విరమణ ఎప్పుడో రాసిపెట్టి ఉంటుందని, ఉద్యోగ విరమణ ప్రభుత్వ ఉద్యోగంలో భాగమేనని భావుపేట ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేటర్ గా 40 ఏళ్ల పాటు విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన ఎలుక రాజు సాంబయ్య ను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సేవలను, ఆయన మంచితనాన్ని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసిపోయిన జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కొనియాడారు. సాంబయ్య లాంటి ఆఫీస్ సబార్డినేటర్ ఏ పాఠశాలలో చూడలేదని వారు తెలిపారు. పనిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన ఉద్యోగులు చాలా తక్కువ మంది ఉంటారని అందులో



సాంబయ్య ముందు వరుసలో ఉంటారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు, సాంబయ్య బంధువులు పెద్ద ఎత్తున పూలమాలు, శాలువాలతో సత్కరించుకున్నారు.

# బాలికల గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 28 :*



స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి హంటర్ రోడ్ లోని ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, కరుణపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదట తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత స్వయంగా పరిశీలించారు. పాఠశాలలోని సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చూసి చెలించిన కడియం, అక్కడి నుండే గురుకుల సెక్రటరీతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వివరించారు. విద్యార్థులకు కూర్చోవడానికి ఫర్నిచర్, స్నానాలకు హాట్ వాటర్ సౌకర్యం మొదలైనవి జూలై నెల వరకు కల్పించాలని కోరారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని,విద్యార్థుల పట్ల నిర్లక్ష ్యం వహిస్తే సహించేది లేదని విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.తరువాత క్లాసు రూంలోకి వెళ్లి విద్యార్థులకు పాఠం చెప్పి, వారిని పలు ప్రశ్నలు అడిగారు.విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యను అందించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.అక్కడి నుండి నేరుగా కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఆహారం, తాగునీరు, కిచెన్, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ లను పరిశీలించారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, అలాగే వర్షాకాలంలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివేలా చూడాలన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 28 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ !! పీ జీ (అటానమస్) కళాశాలను కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి. ఎస్. ఆర్. రాజేందర్సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొ.రాజేందర్ సింగ్ కళాశాలలో విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బందితో సమావేశమై ప్రసంగించారు. తెలంగాణలోని ప్రఖ్యాతమైన డిగ్రీ కళాశాలగా పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలకు ఘనమైన పేరున్నదనీ, బోధనలోను,వసతుల కల్పనలోను ఈ కళాశాల మినీ యునివర్సిటీ లాంటిదనీ ఈ కళాశాలకు నాలుగుస్తంభాలుగా బోధన బోధనేతర సిబ్బంది, విద్యావేత్తలు, విద్యార్థులు మరియు సమాజం ఉండటం గొప్ప విషయమని, ప్రస్తుతం కళాశాలకు ఉన్న న్యాక్ ఏ గ్రేడ్ నుండి ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించాలని సూచించారు. కళాశాల పనితీరుపట్ల సంతృప్తిని వ్యక్తంచేస్తూ ప్రిన్సిపాల్ ను అభినందించారు. తర్వాత ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలోని అన్నివిభాగాలలో విశ్వవిద్యాలయ స్థాయి ఉన్నతమైన బోధన ఉన్నదనీ, ప్రస్తుతం కళాశాలలో రెండువేల మందికి పైగా విద్యార్థులు ఉండటం కళాశాల పనితీరును సూచిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలోవిశ్రాంత ప్రిన్సిపాల్ డా.రాజారెడ్డి, కళాశాల విద్య సూపరిండెండెంట్లు కృష్ణారెడ్డి, ఖురషీద్, వైస్ ప్రిన్సిపాల్ డా.సుహాసిని, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా.సురేష్ బాబు,అకడమిక్ కోఆర్డినేటర్ డా.అరుణ,వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.






## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

*జూన్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం జరుగుతుందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని హమాలి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఉప్పలయ్య బొట్ల చక్రపాణిలు పిలుపునిచ్చారు. శనివారం కమలాపురం మండల కేంద్రంలో హమాలీ కార్మికుల విస్తృత సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులను భవిష్యత్తులో యజమానులకు కట్టు బానిసల్లాగా మార్చే ప్రయత్నం చేస్తుందని అందుకే ఈ కోడ్లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను రక్షి ంచాలని హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు పిలుపునిచ్చారు, అనంతరం సమ్మె కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ నాయకులు దాసరి రవీందర్, ఉచిత తిరుపతి, చుక్క రవి, ఐలయ్య, పాక కుమారస్వామి, బండి ఆనందం, వారికోల్ రాజు, మాట్ల అనిల్, సదానందం తో పాటు 100 మంది హమాలీలు పాల్గొన్నారు.

## రైతులకు అనుకూలంగా ఎలాంటి లొసుగులు లేకుండా అమలు చేయాలి

*28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



శనివారం ఎం సిపిఐ(యు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హన్మకొండ లోని ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి ఎం సిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించినారని ఏడవ గ్యారంటీ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణను విశ్వసించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒకటి, రెండు హామీలు తప్ప మిగిలిన ఎన్నికల హామీలకు బడ్జెట్ లేదని, ఈ సంవత్సరం ఆరు నెలల కాలం గడిపినారు ప్రజాస్వామిక హక్కులపై పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎం సిపిఐయు మండల కమిటీ తరఫున కోరుతున్నాం అని గడ్డం నాగార్జున ప్రభుత్వానికి తెలియజేశారు. , ప్రభుత్వ భూములు పరిరక్షణకు కఠినంగా చర్యలు తీసుకోవాలని, రియల్ ఎస్టేట్ మాఫియా భారీ నుంచి ప్రభుత్వ భూములు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి,7, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి 8, విద్య, వైద్య రంగాలను ప్రైవేట్ రంగం నుండి తొలగించి ప్రభుత్వ రంగంలోకి తీసుకొని రావాలి9, ప్రజల కనీస ప్రజాస్వామిక హక్కు అయినా నిరసన హక్కుకు గ్యారెంటీ ఇచ్చి ఈ ప్రభుత్వం లో సభలు, సమావేశాలను, నిరసన కార్యక్రమాలను, అణచివేతకు గురిచేయడాన్ని తక్షణమే వీరనాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాసరావు, నీల ప్రశాంతి, మడత అరుణలక్ష్మి ్మ, చీపురు ఒదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ కుటుంబానికి ఆర్థిక చేయూత

ములుగు, జూన్ 28, ప్రభాతవార్త :



ములుగు పట్టణంలో నివసిస్తున్న లంబాడ కుటుంబ సభ్యులందరూ తమ వంతు సహాయంగా ఈరోజు భూక్య సునీల్ కుమార్ ఈనెల జూన్ 4వ తారీఖు నాడు పరమపదించారు. వారి యొక్క కుటుంబానికి కొంత మేరకు మానవ దృక్పథంతో ఆర్థిక సహాయం చేయాలనే సంకల్పంతో ములుగు పట్టణంలో నివసిస్తున్న లంబాడ కుటుంబ సభ్యులు సునీల్ కుటుంబానికి చెక్కు రూపంలో 29,105 ఇచ్చారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పిల్లలు కష్టపడి చదివి చనిపోయిన వారి తండ్రి యొక్క ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో స్థిరపడాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ లంబాడ కుటుంబ సభ్యుల యొక్క సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడ కుటుంబ సభ్యులు భానోత్ దేవ్ సింగ్, జరుపుల బాలు, పోరిక సర్వణ్ కుమార్, పోరిక జయరాం, మూడ్ కసన్ సింగ్, అజ్మీరా రాజు నాయక్, పాద్య రవి, పోరిక రాజ్ కుమార్, కుమార్ పాద్య మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు, ఉపాధి హామీ కూలీలకు రైతు భరోసా ఇవ్వాలి

### బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న



**ములుగు, జూన్ 28, ప్రభాతవార్త :** ప్రజా పాలన పేరుతో కౌలు రైతులను, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలను ఆదుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన ఇందిరమ్మ రైతు భరోసా పేరిట కౌలు రైతులకు 15 వేలు , భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఏడాదికి రైతు భరోసా ఇస్తాం అని ప్రకటించి ఇప్పుడు చేతులు దులుపుకున్నారని తెలిపారు. అదే విధంగా గత పంటకు గానూ రైతులకు బోనస్ ఇస్తాం అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, రైతులను అన్ని విధాలా నష్టం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు కూలీలు,భూమి లేని రైతులకు రైతు బీమా పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.

## బాలుర సంక్షేమ వసతి గృహాలలో వైద్య శిబిరం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సంక్షేమ వసతి గృహం లలో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 18 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం లలోని బాలురకు డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి వివరించారు. బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ రత్నకుమారి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం సాజిదా పర్వీన్, ఆశా కార్యకర్త లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రఘునాథ్ రెడ్డికి ఘన నివాళులు

చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త



మున్సిపాలిటీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కళ్లెం రఘునాథరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మృతదేహం పై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్కే ఇబ్రహీం, రెముడాల మధు, గంటా శ్రీనివాసరెడ్డి, చోల్లేటి శ్రీకాంత్, జిట్ట చంద్రకాంత్ తదితరులున్నారు.

## అండర్ పాస్ పరిశీలించిన బిజెపి నాయకులు

చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త



చిట్యాల లో జాతీయ రహదారిపై కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనులలో భాగంగా స్థానిక బస్టాండ్ ఎదురుగా అండర్పాస్ పనులను బిజెపి నాయకులు పరిశీలించారు. పనులను పరిశీలించిన వారిలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్, చిట్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు ముక్కామల పరమేష్ తదితరులు ఉన్నారు.

## ఎంఈఓ కు వినతి పత్రం

హాలియా, ప్రభాతవార్త, జూన్ 28:



ప్రైవేట్ పాఠశాలలో 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం 25!! సీట్లు కేటాయించాలని , ప్రభుత్వం ఆ యొక్క సీట్లను అనుముల మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో సీట్లు ఇవ్వాలనీ ధర్మ స్టూడెంట్స్ యూనియన్ నల్గొండ జిల్లా కమిటీ తరఫున డిమాండ్ చేస్తూ అనుముల మండలం ఎం ఈ ఓ కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే మొట్టమొదటి అవకాశంగా తల్లిగాని తండ్రి గాని లేని వారికి మరియు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అవకాశాలు కల్పించి , సీట్లు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో డి ఎస్ యు నల్గొండ జిల్లా కన్వీనర్ సురేష్ , ఇన్చార్జి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛానల్ పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

### జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** ఛానల్ కార్యాలయం పై దాడి చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షి ంచాలని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి అన్నారు ఈ మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజాస్వామ్యంలో పత్రికలకు ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛ ఉంటుందని అస్వేచ్ఛను హరిస్తేతప్పకుండా ప్రభుత్వం శిక్షి ంచాలని డిమాండ్ చేశారు బెదిరింపులు దాడులతో మీడియాను కట్టడి చేయలేరని అన్నారు ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఆయన సంఘీభావం తెలిపారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రతి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు యువత పాల్గొన్నారు

# ములుగు వార్త

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఏటూర్ నాగారం, జూన్ 28, ప్రభాతవార్త :



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఏటూర్ నాగారం యూనిట్ కార్యవర్గ సమావేశం టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం యూనిట్ ఏటూరు నాగారం మండలం ఐటిడి భవనం నందు నిర్వహించడం జరిగింది. యూనిట్ అధ్యక్షులు బదిలీపై వెళ్లిన కారణంగా ప్రస్తుత కార్యదర్శి బుర్రా అశోక్ ని యూనిట్ అధ్యక్షులుగా మరియు కోశాధికారిగా పనిచేస్తున్న ముబీన్ కుమార్ ని కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలో పనిచేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగస్తుల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ పోలు రాజు మాట్లాడుతూ ఉద్యోగుల అన్ని పెండింగ్ సమస్యలు త్వరలోనే పరిష్కారం అవ్వాలని, తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీమతి మేడిచైతన్య, జాయింట్ సెక్రెటరీ శ్రీమతి పి. శ్రీవాణి, ఎస్ అనిల్ కుమార్, సలీం, విక్రం, హేమంత్, సంధ్య రజిత, మరియు ఏటూరు నాగారం కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించండి. సాంబశివరెడ్డి.

మంగపేట జూన్28, ప్రభాతవార్త.



గోదావరి నీటిని రెండు గ్రామాలకు అందించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి శనివారం నాసిరెడ్డి సాంబశివరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టీ. కొత్తగూడెం, ములుగు జిల్లా మంగపేట మండలం అకినేపల్లి మల్లారం జంట గ్రామాలను సస్యశ్యామలం చేసిన గోదావరి నది సీతారామ ఎత్తిపోతల పథకం కొంతకాలంగా మరామ్మత్తు లకు గురై రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నందున ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి విజ్ఞప్తి చేశారు శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా సరిహద్దు గ్రామమైన టి కొత్తగూడెం అకినేపల్లి మల్లారం గ్రామాలను సందర్శించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎంపీ బలరాం నాయక్ చొరవ తీసుకొని ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పునరుద్ధరించి ప్రారంభించాలని అకినేపల్లి మల్లారం టీ కొత్తగూడెం జంట గ్రామాలు కలిపి సుమారు రెండు వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలం చేయాలని సాంబశివరెడ్డి ఎమ్మెల్యే పాయం కి విజ్ఞప్తి చేశారు దీంతోపాటు చేగర్ల నుండి టీ కొత్తగూడెం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు మంజూరు చేయాలని అదేవిధంగా మణుగూరు ఆర్టీసీ డిపో నుండి టీ కొత్తగూడెం పల్లె వెలుగు బస్ సర్వీస్ పునరుద్దరిస్తే టీ కొత్తగూడంతో పాటు అకినేపల్లి మల్లారం గ్రామ ప్రజానీకానికి ఉపయోగపడుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు అనంతరం నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి ,కటుకూరి శేషయ్య పాడి హేమంత్ రెడ్డి దాట్ల నరేష్ రాజేష్ ముద్దుకృష్ణ చింటూ అకినేపల్లి మల్లారం టి కొత్తగూడెం జంట గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు

**ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు**
**బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం క**
**బిజెపి మతతత్వ పార్టీ**
**కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్**
**కాంగ్రెస్ పార్టీలో ఒక్కరికి ఒకే పదవి**
**నల్గొండ నియోజకవర్గ టిపిసిసి అబ్జర్వర్ నసీర్ అహ్మద్‌బ్లాక్,**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ**





**నల్లగొండ, ప్రభాతవార్త జూన్ 28 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని డిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో జరిగిన నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుం దన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఒక్కరి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలను దండుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం కల్లా అని ఎద్దేవ చేశారు. ఆ పార్టీ నేతల మాటలు ఎవరు నమ్మడం లేదని, ప్రజల విశ్వాసం కోల్పోయారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపి మతతత్వం పేరుతో రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. అందుకు తనే ఉదాహరణ అంటూ చెప్పారు.టిపిసిసి నల్గొండ నియోజకవర్గ అబ్జర్వర్ నసిర్ అహ్మద్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు లభిస్తాయని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించి సామాజిక న్యాయం పాటించి ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్క మండలం నుంచి మూడు దరఖాస్తులను స్వీకరించి స్థానిక నాయకుల సమన్వయంతో ఎంపిక చేస్తామని తెలిపారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. కాగా, సమావేశంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గ నుంచి ఇప్పటివరకు ఎవరికీ రాష్ట్రస్థాయి పదవులు రాలేదని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి డిసిసి అధ్యక్షుడు లేదా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేయగా సమావేశానికి వచ్చిన పార్టీ శ్రేణులంతా మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు బషీర్ అహ్మద్, కత్తుల కోటి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, సంకు ధనలక్ష్మి ్ర, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేసిన బద్దం సుధీర్

*జూన్ 28 ప్రభాతవార్త తిప్పర్తి*



తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం సుధీర్ శనివారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో టి పి సి సి అబ్జర్వర్ నామినేషన్ పత్రం దాఖలు చేశారు ఆయన మాట్లాడుతూ తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గత పది సంవత్సరాల నుంచి కొనసాగు తున్నానని మండలంలో అన్ని గ్రామాలతో తనకు సంబంధాలు ఉన్నాయని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సేవ స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఆపద కాలంలో పార్టీకి అండగా నిలిచానని మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలని కోరారు

## పిడి విజయ్ కుమార్ ఘన సన్మానం

*కట్టంగూర్, జూన్ 28, ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ ఫిజికల్ డైరెక్టర్ మారినేని విజయకుమార్ పదవీ విరమణ వీడ్కోలు అభినందన సభ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన సన్మాన మహోత్సవంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగులు లింగయ్య యాదవ్, మండల విద్యాధికారులు అంబటి అంజయ్య, మేక నాగయ్య మాజీ మండల విద్యాధికారి రవీందర్, మాజీ ప్రధానో పాధ్యాయులు పున్న రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు, పలు ప్రాంతాల పలువురు ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు,విజయ్ కుమార్ శిష్యులు హాజరయ్యారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాల శ్రమ, అంకిత భావం, మానవతా దృక్పథం మరువలేవని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి క్రీడల ద్వారానే బ్రతుకు మార్గాన్ని చూపి వారు జీవితంలో స్థిరపడే విధంగా చేసిన పి డి విజయ్ కుమార్ సేవలు మరువ లేనివన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,శిష్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళ కడుపులో నుండి కణతిని తొలగించిన డాక్టర్ల బృందాన్ని సన్మానించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించడం సంతోషం.**





**నల్లగొండ, ప్రభాతవార్త, జూన్ 28 :** వృత్తిపరంగా ఎన్నో ఒత్తిడిలు ఉన్నప్పటికీ వైద్య వృత్తి లో ఉంటూ పేద ప్రజలకు వైద్య సేవ లందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు దీటుగా నల్గొండ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి డాక్టర్లు అరుదైన శస్త్ర చికిత్సలు చేయడం పట్ల ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లను శనివారం ఆమె అభినందించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడం డాక్టర్ల బాధ్యత అయినప్పటికీ వారు చేస్తున్న సేవలు అమోఘమని, అందుకుగాను వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వ ప్రధానా స్పత్రిలో ఒక డాక్టర్ల బృందం మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా , నిర్వహించగా మరో డాక్టర్ల బృందం 60 సంవత్సరాల వయసు కలిగిన మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 6 కిలోల కణతిని తొలగించారు. ఇందుకుగాను శనివారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ల బృందంలోని డాక్టర్లు శ్రీకాంత్, నిఖిత, దివ్య, అనస్తేసియా డాక్టర్లు డాక్టర్ బద్రి నారాయణ, పరమేశ్వరి, సుధ, గిరిలను శాలువా, జ్ఞాపికలతో సన్మా నించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి రెండింటిని పటిష్టం చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నదని తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.సహాయ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నగేష్ మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యులకు, అలాగే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సాహానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీతో పాటు, అన్ని రకాల సౌకర్యాలు, వైద్యపరమైన జాగ్రత్తలు, సేవలు అన్ని బాగున్నాయని ,అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడుపులో నుంచి 6 కిలోల కణతిని తొలగించిన డాక్టర్ల బృంధాన్ని ఆయన అభినందించారు. శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్లు శ్రీకాంత్,అనస్తేసియా డాక్టర్ బద్రి నారాయణ లు మాట్లాడుతూ శస్త్ర నిర్వహించిన రోగి వివరాలు,సహకరించిన డాక్టర్లు, అనస్తేసియా బృందం తదితర వివరాలను వెల్లడించారు. అంతకు ముందు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ గదిలో నిర్వహించిన ప్రభుత్వ వైద్య కళాశాల మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసే మౌలిక సదుపాయాలు, అకాడమిక్ సౌకర్యాలు, భవనాలు, లెక్చర్ హాల్స్, లైబ్రరీ, లేబరేటరీ, విద్యార్థుల సంక్షేమం ,హాస్టల్ తదితర విషయాలపై సమీక్షి ంచారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు కాకుండా అత్యవసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆ పక్కనే ఉన్న ఎస్ఎల్బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్ నిర్మాణాన్ని తనిఖీ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, సాధ్యమైనంత త్వరగా ఈ భవనాన్ని అందు బాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ సహాయ డైరెక్టర్ డాక్టర్ నగేష్ తో పాటు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాని, ప్రభుత్వ ప్రధానా స్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్ , ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ వినీల రాణి, రామచంద్ర, టి ఎస్ ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజీజ్,డాక్టర్లు వందన, స్వరూప రాణి, తదితరులు ఉన్నారు .

## స్వయం ఉపాధితో ముందుకు సాగాలి



**నార్కట్ల్ ప్రభాతవార్త జూన్ 28** స్వయం ఉపాదితో ముందుకు సాగుతూ పది మందికి ఉపాధి కల్పించడం హర్షించదగిన విషయమని నాణ్యమైన సేవలను అందించి అందరి మన్ననలను పొందాలని పిలుపునిచ్చారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దేవి ప్రసాద్ ఉడిపి హోటల్ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.కార్యక్రమంలో పసునూరి దయాకర్, పాల్వాయి ప్రసాద్, జిన్నయ్య శెట్టి, దుబ్బాక శ్రీధర్,దోసపాటి విష్ణుమూర్తి, పుల్లెంల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే నాయిని

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని ఎంబీఏ విభాగం ప్రాంగణంలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఈవి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీవీ సేవలు దేశానికే ఆదర్శం

### - కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ సెమినార్ హాల్‌లో పివి నాలేడ్జ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన పివి నరసింహారావు జయంతి కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ వి.రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి నివాళులర్పించి, సేవలను కొనియాడారు. పివి అందించిన ఆర్థిక సంస్కరణలే ఈ రోజు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని, ఆయన జీవితం ఆదర్శనీయమని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల నుండి మొట్టమొదటి సారిగా ఈ దేశానికి ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ఈ దేశ ఆర్థికస్థితి గతిని తన ఎల్‌పీజీ సవరణల ద్వారా దేశంలో సంచలనమైన మార్పు తీసుకువచ్చారు. అనేక బాషలలో ప్రావిణ్యం పొంది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. నేటియువత పీవీని స్ఫూర్తిగా తీసుకోని సమాజంలో రుగ్మతలను ప్రశ్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డా.సంకినేని వెంకటయ్య, స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్ బైరి నిరంజన్, డా.సత్యనారాయ, డా.నాగరాజ్, తెలుగు విభాగ అధిపతి డా.మామిడి లింగయ్య, డా. ఆకుతోట శ్రీనివాస్, డా.బ్రహ్మయ్య, డా.శ్రీధర్, డా.మంద వీరాస్వామి, కళ్లేపల్లి ప్రశాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీజు తగ్గించాలని పరిశోధన విద్యార్థుల ఆందోళన

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ: పరిశోధన విద్యార్థుల రెన్యువల్ ఫీజును తగ్గించాలని, తేదీని పొడిగించాలని డిమాండ్ చేస్తూ కేయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు పరిశోధన విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ఫీజు పెంపుతో విద్యార్థులపై అదనపు భారం పడుతుందని ఏకపక్షంగా ఫీజును పెంచి విద్యార్థులపై భారంమోపడం సమంజసం కాదని, పెంచిన ఫీజును తగ్గించి పాత ఫీజునే కొనసాగించాలని, విద్యార్థులపై ఫీజుల భారం మోపడం ఏంటని ప్రశ్నించారు. చాలామంది విద్యార్థులు ఫీజులు కట్టలేని దుస్థితిలో ఉన్నారని, గతంలో ఫీజు తగ్గించాలని విసికి వినతిపత్రం ఇచ్చిన ఇప్పటివరకు స్పందనే లేదని, పరిశోధన చేసే విద్యార్థుల ఫీజులు తగ్గిస్తే తప్పేంటని వారు అన్నారు. ప్రభుత్వం, యూనివర్సిటీ నుంచి ఎలాంటి సహాయం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఫీజులు పెంచి విద్యార్థులపై భారంవేయడం అంటే మూలిగే నక్కమీద తాటిపండు పడ్డ చందంగా ఉందన్నారు. రెండవ విడతల చేరిన విద్యార్థులకు సంవత్సరంకాక ముందే ఫీజు చెల్లించమనడం విడ్డూరంగా ఉందన్నారు. పెంచిన రెన్యువల్ ఫీజులు వెంటనే తగ్గించి ఫీజు చెల్లింపు తేదీని పొడిగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేయూ పరిశోధక విద్యార్థులు డి. బొచ్చు తిరుపతి, అంకెల శంకర్, డి.తిరుపతి, కే.సుమన్, కందికొండ తిరుపతి, స్వామి, రాజారాం పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల తనిఖీ, పర్యవేక్షణ షురూ

### - కేజీబీవీ, మోడల్‌స్కూల్ సందర్శించిన కలెక్టర్
### - విద్యార్థుల భోజనం, చదువుపై ఆరా
### - ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై శ్రద్ధపెరుగుతుంది
### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :





విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువుపై వారికి మరింత శ్రద్ధ పెరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శనివారం విద్యార్థులకు అందుతున్న భోదన తీరు, వారి సామర్థ్యాలను అలాగే వారికి అందుతున్న పౌష్టికాహార నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా బడిబాట పట్టారు.ప్రభుత్వ పాఠశాల తనిఖీ, పర్యవేక్షణను షురూ చేశారు.గత విద్యా సంవత్సరంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల నిరంతర పర్యవేక్షణ, పరిశీలన, రివ్యూలతో పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలబెట్టిన విషయం తెలిసిందే. ఈసారి మొదటి స్థానంలో జనగామ జిల్లా ఉండేలా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను సన్నద్ధం చేస్తున్నారు. ఈసందర్భంగా జనగామ జిల్లా లింగాలగణపురం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్‌స్కూల్‌ల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష సంబంధిత అధికారులతో సందర్శించి నిర్వహణతీరును పర్యవేక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడే మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. కుందారం విద్యార్థిని తాను కేజీబీవీలో విద్య బాగుందని తెలుసుకొని ఆరవ తరగతిలో చేరడం జరిగిందని కలెక్టర్కు వివరించారు. విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే ప్రతిరోజు కూరగాయలు మారుస్తూ, వారు ఎక్కువగా ఇష్టపడే కూరగాయల్ని వండించాలని నిర్వాహకులకు సూచించారు.స్టోర్ రూమ్‌ను తనిఖీచేసి కోడిగుడ్ల బరువును పరిశీలించారు. అదేవిధంగా పల్లీలనాణ్యత, ఆయిల్ ప్యాకెట్ తయారి తేదీలను పరిశీలిస్తూ, వస్తువులను దిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలని తెలియజేశారు. ప్రయోగశాల పరికరాలు, ఫైర్ యంత్రాలపై ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు కూడా శిక్షణ ఇవ్వాలన్నారు.తదనంతరం మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుంటూ విద్య ఉపాధి మార్గంగా ఉండేలా ఎంపిక చేసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు కావాలన్నారు. విద్యార్థులకు ఇస్తున్న సైన్స్‌బోధన పరిశీలిస్తూ అనుమానాలను నివృత్తి పరచుకోవాలని, తద్వారా విద్యపై పట్టు సాధించవచ్చునన్నారు. ఉపాధ్యాయులు సదానందం తన కూతుర్ని ఇదే



స్కూల్లో చేర్పించానని కలెక్టర్‌కు తెలియపరచగా కలెక్టర్ అభినందిస్తూ తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు.మోడల్ స్కూల్ ఆవరణ ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రవీందర్, విద్యాశాఖ అధికారి భోజయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, మోడల్ స్కూల్ ఇన్చార్జి సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు సమర్ధవంతంగా పనిచేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు సమర్ధవంతంగా పనిచేయాలనీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, ఎన్ బిడబ్ల్యూ వారెంట్లు, ఎస్సి, ఎస్టీ కేసులు, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు, పోక్సో కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షల అమలుపై చర్చించి, పోలీసు అధికారులకు మార్గనిర్దేశం చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..పోలీసు విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా నిర్వర్తించాని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది పకడ్బందిగా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల పనితీరు ను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫంక్షన్ వర్టికల్ లలో ఎవ్వరికి కేటాయించినా విధులను వారు అప్డేట్ చేస్తూ మెరుగుపరచుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలనీ, సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పోలీసు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సత్వరంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. అలాగే అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నిత్యం వాహన తనిఖీలు చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. అలాగే జిల్లాలో రౌడి షిటర్స్ పై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, సూర్య నారాయణ, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# అధికారుల నిరక్ష్యం... మూగ జీవాలకు శాపం

**వ్యవసాయ భూముల్లో కంచె లేని ట్రాన్స్ఫర్మర్ లు**

**ప్రమాదపు అంచున వ్యవసాయ పనులు**

*నడికూడ, జూన్ 28,ప్రభాతవార్త:*



వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ల చుట్టూ ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో రైతులకు, మూగ జీవాలకు ఎప్పుడు ఇలాంటి ప్రమాదం జరుగుతుందో అని భయాందోళనతో రైతులు పనులు సాగిస్తున్నారు. మండల పరిధిలో వ్యవసాయ భూముల్లో కంచలేని ట్రాన్స్ఫర్మర్లు రైతులకు, మూగ జీవాలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. దీంతో రైతులు, రైతు కూలీలు భయంతో పనులు చేయాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షి ంచాల్సిన సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు రైతుల నుండి వినబడుతున్నాయి. వ్యవసాయ భూముల్లో అక్కడక్కడా స్తంభాలు వంగి ఉండి విద్యుత్ తీగలు వ్యవసాయ పనులు చేసేటప్పుడు తాకే విధంగా ఉన్నాయి. రైతులు వ్యవసాయ పనులు చేసేటప్పుడు ప్రమాదపు అంచున పనులు చేయవలసి వస్తుందని వారు వాపోతున్నారు. రైతులు అజాగ్రత్తగా ఉన్నట్లయితే రైతుల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంటుంది. ట్రాన్స్ఫర్మర్ ల చుట్టూ ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో మూగ జీవాలు ట్రాన్స్ఫర్మర్లకు తాకి మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. అంతేకాకుండా వేలాడుతూ ఉన్న తీగలు ఒకదానికి మరొకటి తగిలి నిప్పురవ్వలు పంటచేలపైన పడి పంటలు దగ్ధమైన సంఘటనలు కూడా గతంలో చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మండల పరిధిలో వ్యవసాయ భూముల్లో పర్యవేక్షి ంచి ప్రమాదకరంగా ఉన్న వాటిని గుర్తించి ప్రమాదాలు జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

**భద్రకాళి బండ్ పై స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పరిశీలన**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



భద్రకాళి బండ్ పై పూర్తయిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయి లో సందర్శించి పరిశీలించారు.స్మార్ట్ సిటీ ప్రాజెక్టు లో భాగంగా భద్రకాళి బండ్ పై ఎ బి సి డి జోన్ల వారీగా ఇప్పటికే పూర్తి చేసిన పనులను వాటి అంచనా వ్యయాల తో పాటు సమగ్ర వివరాలను కమిషనర్ ఇంజనీరింగ్ స్మార్ట్ సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొంది వాగు నుండి వచ్చే నాల తో పాటు పోతన జంక్షన్ ప్రాంతం నుండి వచ్చే 12 మోరీల నాలలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయా జోన్ లలో మిగిలిపోయిన ఎలక్ట్రికల్ సివిల్ పనులను కమిషనర్ పరిశీలి ంచారు. ఈ ఈ లు శ్రీనివాస్ రవికుమార్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి శ్రీనివాసరాజు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరుకున్న భద్రకాళి శాకంబరీ ఉత్సవాలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్స వములు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీ రాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. శాకంభరీ ఉత్స వ నిర్వహణలోని మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి మరియు షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం "కుల్లా" గా మరియు సాయంకాలం "నిత్యక్లిన్నా" గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు."కుం" లాతీతి "కుల్లా" భూమిని ఉద్ధరించింది కాబట్టి అమ్మవారిని కుల్లాగా పిలుస్తారు. రాక్షసుల భారినుండి వరాహమూర్తి రూపంలో నారాయణుడు భూమిని తన కోరలపైకి ఎత్తుకొని రాక్షస సంహారం చేసి ఈ భూమండలాన్ని కాపాడారు. నారాయణమూర్తిలోని ఆ వారాహి శక్తియే ఈ కుల్ల మాత. భూమండలాన్ని ఉద్ధరించి సకల సస్యాభివృద్ధి ఫలాది వృక్ష సమూహములను వృద్ధి చేసి అసురీ శక్తులనుండి సమస్త ప్రాణికోటిని రక్షి ంచి పెంచి పోషిస్తుంది ఈ తల్లి. ఈమెను ఆరాధించిన వారికి శత్రుబాధ తొలగిపోతుంది. ఇదే ఫలితాన్ని షోడశీ క్రమంలోని నిత్యక్లిన్నా అమ్మవారు ఇతోధికంగా. ఇస్తుంది.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బరిలో ఉంటాది

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*




మండల కేంద్రములో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఎల్కతుర్తిలో కమలాపూర్, బీమదేవరపల్లి, మండలాల పార్టీ ముఖ్యుల సమావేశం శనిగరపు రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సీపీఐ కార్యకర్తలు సిద్దంగా ఉండాలని, ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటేనే మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారని, నిత్యం ప్రజాసమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని చెప్పారు. మావోయిస్టులను కగార్ ఆపరేషన్ పేరుతో హత్య చేయడం సరికాదని, మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసి కమ్యూనిస్టులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎల్కతుర్తిలో త్రిపుల్ ఐటి విద్యా కేంద్రాన్ని నెలకొల్పి ఈ ప్రాంత అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ పాటు పడాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, మంచాల రమాదేవి, నకిర్త ఓదెలు, జక్కు రాజు గౌడ్, ఆదరి రమేష్, మర్రి శ్రీనివాస్, కొంగల రామచంద్రారెడ్డి, తిరుమల, మర్రి విజయ్, బొంత మల్లయ్య, చంద్రమోళి, సుంచు కుమారస్వామి, తండ ముండయ్య, నిమ్మల మనోహర్, గడ్డం లలిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిమందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి

*గార్ల, జూన్28 ప్రభాతవార్త:*

మద్యంమత్తులో గడ్డిమందు సేవించిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందిన విషాదసంఘటన మండలంలో జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి శేరిపురం గ్రామపంచాయతీ దుబ్బతండాకు చెందిన భూక్య ఫూల్‌సింగ్ మద్యానికి బానిసై ఎటువంటి పనులు చేయకుండా ఉంటున్న క్రమంలో 27వతేదీన మద్యం మత్తులో గడ్డిమందు సేవించగా కుటుంబసభ్యులు వెంటనే మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతిచెందాడని మృతుడి కొడుకు భూక్య గణేష్ దరఖాస్తులో పెర్కొంటు పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై పెర్కొన్నారు.




## రైతు భీమా అమలు చేయాలి

**రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిషన్ రావ్**

*నడికూడ, జూన్ 28,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా వెంటనే అమలు చేయాలని రైతు రక్షణ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతుకు పంట భీమా లేకపోతే నష్టపోతున్నారని, గతంలో వరంగల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు నష్ట పోయారని పంట భీమా కనుక ఆ సమయంలో అమలులో ఉంటే రైతులకు న్యాయం జరిగేదని అన్నారు. రైతు భీమా అమలు చేయాలని రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావ్ ప్రభుత్వానికి మెమోరాండం ద్వారా కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వం కూడా రైతుల పట్ల సానుకూలంగా స్పందించి రైతు భీమా అమలు చేయాలని కిషన్ రావు ఒక ప్రకటన లో కోరాడు.

## ఏఈ పీఆర్ ఏ గా మండలానికే ఆదర్శం

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండలంలోని ఏఈ గా విధులను నిర్వహిస్తున్న శుభాష్ రెడ్డి ఆదివారం రోజున ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యములో స్థానిక ఓ పంక్షన్ హాల్ లో పదవి విరమణ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఎన్ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.శభాష్ రెడ్డి ఎ ఈ పీ ఆర్ ఓ గా విధులను నిర్వహించి పలు పదోన్నతులు .గ్రామాలలో మంచి పేరున్న శభాష్ రెడ్డి పదవి విరమణ చెయ్యడం ఒదిక్కు భాధ ఉన్నప్పట్టికీ ప్రభుత్వ సెక్టర్లో ఉన్నప్పటి పదవి విరమణ పొందడం సహజమని అన్నారు 40 ఏండ్ల ప్రస్తావన ఎన్నో ఒడిదొడుకులు పాత ఉమ్మడి జిల్లా వరంగల్ లో ని వెంకటాపురం. ములుగు ఖమ్మం భద్రచలం.ఆత్మకూరు ధర్మారం హుజూరాబాద్ 1998 నుండి వివిధ జిల్లాల్లో పనిచేసి 2004నుండి పంచాయతి రాజ్ పీ ఆర్ ఎ గా2009లో హుజూరాబాద్ ఎల్కతూర్తి కమలాపూర్ ధర్మ సాగర్ ఇన్చార్జి పీ ఆర్ ఎ గా విధులను నిర్వహించిన శభాష్ రెడ్డి 2025 న పదవి విరమణ చెయ్యడం భాదగానే ఉందని అన్నారు కెసిఆర్ ప్రవేశ పెట్టిన మిసన్ భగీరథ ప్రోగ్రాం ను మండలములో నీ వివిధ గ్రామాల్లో నీటి నీ అందించడమే కాకుండా కమల పూర్ ధర్మసాగర్ మండలలో చాకచౌక్యంగా మిగిలిన నిర్వహించి పేరు సంపాదించిన సుభాష్ రెడ్డి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు పేరుపేరునా రుణపడి ఉంటారని అధికారులు మీడియాతో వివరించారు

## పివికి బిజెపి ఘన నివాళులు

*భీమదేవరపల్లి జూన్ 28 ప్రభాతవార్త:*



మాజీ ప్రధాని పీవీ జయంతికి బిజెపి నాయకులు ఘన నివాళులర్పించారు. శనివారం రోజున పివి స్వగ్రామ వంగరలో పీవీ విగ్రహానికి బిజెపి జిల్లా కార్యదర్శి కుమారస్వామి గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ భూసంస్కరణ చేపట్టి పేదలకు భూమి పంపిణీ చేయడం, దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ గతి ప్రగతికి దేశాభివృద్ధికి దోహద పడిందని కొనియాడారు. పివీశత జయంతి ఉత్స వాల తో టిఆర్ఎస్ పార్టీ పివి స్మృతి వనం ఏర్పాటులో కాలయాపన చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు గడిచిన పివీ స్మృతి వన పనులను నిరక్ష ్యం చేశారని అన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ ప్రభుత్వాలు పీవీని రాజకీయంగా వాడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పివి స్మృతివనాన్ని త్వరగా తిన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊ సకోయిల కిషన్, నోముల బిక్షపతి, కంకల సదానందం, శనిగరం ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్ సాయి తేజ గాజుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావ సహృదయుడు " జైన రమేష్‌కు డాక్టరేట్ " ప్రధానం..



**జనగామ టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :** పలుస్వచ్ఛంద సేవాసంస్థల యందు సభ్యత్వాన్ని కలిగి వుండి వాటి ద్వారా చేసిన ఎన్నోసేవా కార్యక్రమాలను గుర్తించి గుడ్‌న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ యుఎస్ఎ అనుబంధసంస్థ గాడ్‌సన్ హోలీ తియలాజికల్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరి నందు జైన రమేష్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈసందర్భంగా జైన రమేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కరోనా విపత్తునందు తనస్వంత డబ్బులతో (సుమారు 3లక్షలు) ఎంతో మందికి నిత్యవసర సరుకులను అందించి సేవ చేశానని, సుమారు 50ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు క్రీడా సామాగ్రిని, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్స్, స్కూల్ బ్యాగ్స్ అందించినట్లు తెలిపారు. వివిధప్రాంతాలలో ఉచితఆరోగ్య శిబిరాలను ఏర్పాటుచేసి ఎంతోమందికి మధుమేహవ్యాధి నిర్ధారణ పరీక్షలు, లివర్ పరీక్షలు, బోన్ పరీక్షలు, గుండె పరీక్షలు పలు రకాలైన ఆరోగ్య పరీక్షలను నిర్వహించి ఉచిత సేవలందించినట్లు తెలిపారు. అదేవిధంగాఆధ్యాత్మికంగా పలు ఆలయాలకు తనవంతు బాధ్యతగా శక్తికి మించి కూడా విరాళాలు అందించానని, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పేద ఆర్యవైశ్య కాలేజీ విద్యార్థులకు అవసరమగు వారికి సొంతడబ్బులతో, కొన్నిసార్లు తన మిత్రుల సహకారంతో కంప్యూటర్స్, కాలేజీ ఫీజులు, పుస్తకాలు అందించానని, వారు ఇప్పుడు మంచి ఉద్యోగాలు చేస్తూ వారు కూడా ఇతరులకు సహాయం చేస్తున్నారన్నారు. అదేవిధంగా గత సంవత్సరం(2023-24) లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్‌గా తనవంతు బాధ్యతగా జనగామ నందు ఉన్న మాతా శిశు సంక్షేమ కేంద్రం ఛంపక్ హిల్స్ నందు తన బంధువులు, మిత్రులు, ఆర్యవైశ్యులు, లయన్స్ సభ్యులు అందరి సహాయ సహకారాలతో నిరంతరాయంగా 365రోజులు సుమారు రోజు 300మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత గొప్పసేవా కార్యక్రమం అతనికి పేరు ప్రతిష్టలు అందించిన కార్యక్రమం అన్నారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో ఏర్పాటు చేసిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ నందు 7777ఓట్లతో మొదటి నాల్గవ స్థానంలో గెలుపొందారని తెలియచేయుటకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా ఎంతోమంది పేదవారికి ఉచితకంటి ఆపరేషన్లు చేసుకునే విధంగా ప్రోత్సహించి ఉచిత కంటి ఆపరేషన్స్ చేసుకొనుటలో సహాయం చేశానన్నారు. ఇలాంటి అన్ని సేవలను గుర్తించి ప్రముఖ గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ యుఎస్ఏ అనుబంధ సంస్థ గాడ్‌సన్ హోలీ తియలాజికల్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరి నందు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ పొందినందుకు ఎంతో గర్వపడుతూ సంతోషిస్తూ ఇలాంటి ప్రోత్సాహాన్ని ఇకముందు ఎన్నోసేవా కార్యక్రమాలను చేయడానికి దోహదపడుతుందని భావిస్తూ ఈ యొక్క అవార్డు రావడంపట్ల నాకు సహాయపడిన ప్రతీఒక్కరికి నన్ను ప్రోత్సహించిన పెద్దలకు, నాస్నేహితులకు, కుటుంబ సభ్యులకు, లయన్ సభ్యులకు, ఆర్యవైశ్య బంధువులకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తు ఎప్పటికీ ఇలానే ఉంటే నన్ను ఆశీర్వదించాలని మనస్పూర్తిగా కోరుకుంటన్నట్లు డాక్టర్ జైన రమేష్ తెలిపారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**బచ్చన్నపేట, జూన్ 28 ప్రభాతవార్త :** ఇటీవలే ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన జనగామ నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత, విద్యాదాత ఎమ్మెల్యే డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డిని హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్‌లోని వారినివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వారినివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రిరమణరెడ్డి, బోడిగం చంద్రారెడ్డి, పులిగిల్లా పూర్ణచందర్, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, వేముల సాగర్‌గౌడ్, మాజీ సర్పంచులు నరెడ్ల బాల్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ముసినిరాజు, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్, కంసాని మహేందర్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, కర్నాల వేణుగోపాల్, బొమ్మెన సందీప్‌గౌడ్, బోడిగం గోవర్ధన్‌రెడ్డి, అట్లా సందీప్ రెడ్డి, కొయ్యడి శ్రీనివాస్ గౌడ్, కపర్తి హరిప్రసాద్, దసరాం శ్రీనివాస్, పారుపల్లి చంద్రమోళి, పిడుగు మహేష్, బోడిగం శ్రీపాల్‌రెడ్డి, సిద్ధారెడ్డి, గంధమల్ల మహేష్, ముసిని శ్రీశైలంగౌడ్, రామాంజయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు రూ.10లక్షల ఇన్సూరెన్స్..!

### -16మంది ఇన్సూరెన్స్ చేయించిన బానోతు జితేందర్‌నాయక్



**రఘునాథపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :** తన పుట్టినరోజును సామాజిక సంక్షేమానికి అంకితం చేస్తూ రఘునాథపల్లి మండలం గిద్దెబండాతండా(జిబి తండ)కు చెందిన యువ నాయకుడు, సామాజిక సేవాకార్యకర్త బానోత్ జితేందర్ నాయక్ ప్రజల హృదయాలను హత్తుకునే విధంగా చక్కటి కార్యక్రమాన్ని చేపట్టారు. తమగ్రామం నుండి రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల తల్లిదండ్రులకోసం ఒక్కొక్కరికి రూ.10లక్షల విలువైన ప్రమాదరోగ్య బీమాపథకాన్ని ఉచితంగా తనఖర్చుతో అందజేశారు. ఈసందర్భంగా జితేందర్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందించడం, పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల భద్రతను కాపాడడం. పిల్లలకు నాణ్యమైన విద్యను గ్రామం నుండే అందించడంలో సహకరించడం, డ్రాప్ అవుట్స్ తగ్గించడంతోపాటు. పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని పెంచుకోవడం కోసం తనవంతు సహకారం అందిస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలే కాదు, ప్రభుత్వ పాఠశాలలకూ విశ్వసనీయత, నాణ్యత ఉండాలన్నదే తన ఆశ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ఒక గొప్ప నిర్ణయంఅని, వారికి ధైర్యాన్ని ఇవ్వాలన్నది తన ప్రయత్నం అన్నారు. ఈ సందర్భంగా జితేందర్ నాయక్‌ను గ్రామ పెద్దలు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమం గ్రామాల్లో విద్యకు ఒకొత్త దిశ చూపించిందని పలువురు వారి అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సాయిబాబు. బీపీఎం ప్రియాంక, బానోత్ బెనర్జీ నాయక్, బానోత్ గణేష్ నాయక్, బానోత్ లింగమూర్తినాయక్, బానోత్ చంద్రకళ, దీపానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి



**బచ్చన్నపేట, జూన్ 28 ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఎంపిడివో వెంకట మల్లికార్జున్ అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలకేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆపిసర్ల సమన్వయ సమావేశంలో వారు పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులు, ప్లాంటేషన్, పిట్టింగ్ ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్, మనజిల్లా మన నీరు, క్లోరినేషన్‌పై సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ ఎ.వెంకటమల్లికార్జున్, తహశీల్దార్ ఫణికిషోర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, ఎంఈవో ఐ.వెంకట్‌రెడ్డి ఏఈ ఆర్.డబ్ల్యుఎస్ చామంతి, ఏఈ హౌసింగ్ ఈశ్వర్, ఏపీఓ కృష్ణయ్య, ఏపీఎం నాగేశ్వరరావు, సిసిలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర, వద్ద జరిగిన సమావేశంలో టిఎలు, ఎఫ్ఎలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ప్రమాదాల నివారణకు జనగామ పోలీసుల కృషి

### - గానుగుపహాడ్ వంతెన, తాత్కాలిక రోడ్డు మరమ్మతులు



**జనగామ టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :** జనగామ పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించడంలోనే కాకుండా వారికి ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా చూడడమే వారి బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా జనగామ నుంచి హుస్నాబాద్ వెళ్లే రహదారి మీద గానుగుపహాడ్ వంతెన వద్ద ప్రమాదకరంగా మారిన రోడ్డును జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ సందర్శించి పరిశీలించి ప్రయాణీకుల రహదారి ప్రమాదకరంగా ఉండడం గుర్తించారు. అలాగే ఈ రహదారిపై గతంలో ఇక్కడ ప్రమాదాలు జరిగిన విషయాన్ని గుర్తించి వెంటనే మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించడంతో జనగామ పోలీసులు శనివారం జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి పర్యవేక్షణలో నాలుగు టిప్పర్ల మట్టిని రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడంతోపాటు రోడ్డును చదునుచేయించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. రోడ్ల బాగోగులను ఆర్ అండ్‌బి అధికారులు పట్టించుకుని చర్యలు తీసుకోవాల్సి ఉండగా, పోలీసులు వారు నిర్వర్తించే ప్రజల రక్షణ విషయంలోనే కాకుండా వారు ప్రయాణించే రహదారుల బాగోగులను కూడా పట్టించుకుని మరమ్మతులు చేయిస్తుండడంతో ఆదారిన పోయే ప్రయాణీకులు పలువురు పోలీసులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు.

## వరినాట్లకు సిద్ధమవుతున్న రైతన్నలు

**నర్మెట, జూన్ 28 ప్రభాతవార్త :**





ముందు మురిపించిన తొలకరి జల్లులు రైతన్నను నిరాశ పరుస్తున్నాయి. రుతుపవనాలు ముందస్తుగానే వస్తాయన్న సమాచారంతో సంబరపడిన రైతన్నలు విత్తనాలు కొనుగోలు చేసి ఖరీఫ్ సాగుకు సమాయత్తమయ్యారు. ఈ క్రమంలో వర్షాలు వెనుకడుగు వేయడంతో కొంతమేర పత్తి విత్తనాలు నాటి బోరు బావులు, బావులతో వరి నారుమళ్ళ సిద్ధం చేసుకుని నారు పోశారు. నాట్లకు ఇంకా కొద్ది కాలం ఉండడంతో పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. గత ఖరీఫ్ 2024-25లో వరి11057, పత్తి6669, అపరాలు 119 మొక్కజొన్న 11, ఎండుమిర్చి 23ఎకరాలలో సాగు చేశారు. కాగా, ఈ ఖరీఫ్‌లో మొక్కజొన్నసాగు పెరగడం మిగిలిన సాగు సుమారు 20శాతం మేర తగ్గవచ్చని రెండు మూడు రోజుల్లో వర్షం కురువని పక్షంలో రైతన్నలు తీవ్రనష్టం వాటిల్లుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

## పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**నర్మెట, జూన్ 28 ప్రభాతవార్త :** ఇటీవల గాయపడి శస్త్ర చికిత్స చేయించుకుని కోలుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మండల బిఆర్ఎస్ నాయకులు హైదరాబాదులో ఆయన నివాసంలో శనివారం కలిశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మాజీ జడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జాలశ్వేత, కిషన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్టల రాజు, కుంటి కమలాకర్, లక్ష్మయ్య కుంటిబాబు తదితరులు ఉన్నారు.

## వర్షాలు కురియాలని గ్రామదేవతలకు పూజలు

**రఘునాథపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :** మండలం శ్రీమన్నారాయణపురం గ్రామంలో వర్షాలకోసం మహిళలు, రైతులు కలిసి గ్రామ దేవతలకు నీళ్ళు పోసే కార్యక్రమం నిర్వహించారు. రైతులు. గ్రామస్తులు కలిసి ప్రత్యేక పూజలు చేసి వర్షాలు కురవాలని ప్రార్థించారు. వర్షాలు లేక వేసిన పంటలు ఎండిపోతున్నాయని, వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపించాలని వేడుకున్నారు.

# ప్రభుత్వ వైద్య విద్య కళాశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలి

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి, నర్సంపేట, జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట మెడికల్ కళాశాలలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో ప్రిన్సిపాల్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్తో ఆస్పత్రి వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా నర్సంపేట డికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను



ప్రిన్సిపల్ డా. మోహనదాస్ని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీఎమ్సి నర్సంపేటలో ఉన్న ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ఇతర సేవల గురించి, వైద్యులు సిబ్బంది తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధ ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిషన్, వైస్ ప్రిన్సిపాల్ డా. లక్ష్మీనారాయణ, డా. శ్రీదేవి పలు విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## విప్లవోద్యమానికి డీవీకే ఆలోచనలు ఆచరణీయం

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త



విప్లవోద్యమానికి డీవీకే ఆలోచనలు ఆచరణీయమని ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. శనివారం ఆదర్శ కమ్యూనిస్టు దుర్గంపూడి వెంకట కృష్ణన్న 3 వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడ్డూరి రాజు మాట్లాడుతూ విప్లవ ఉద్యమానికి తన చిన్న తనంలోనే నిజామాబాద్ జిల్లాకు వచ్చి అంచలంచలుగా ఎదుగుతూ ఉద్యమం వైపు ఆకర్షితులై ప్రభుత్వ లేబర్ ఆఫీస్గా ఉన్నప్పటికీ వారి ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమాలవైపు డివికె అన్న నడిచాడన్నారు. కార్మిక సంఘం స్థాపించి అనేక నాయకులను విప్లవం వైపు నడిపడన్నారు. బీడీ కార్మికుల అభ్యున్నతి కోసం, జీవన భృతి కోసం పోరాటం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు కత్తుల కొమురయ్య, సింగరబోయిన కట్టయ్య, టీయూసిఐ డివిజన్ రాజేందర్, పివైఎల్ అధ్యక్షులు అడ్డూరి మనోహర్ చారి ఇతర ప్రజాసంఘాల నాయకులు, ఉప్పలయ్య, శంకర్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో విద్యార్థులు యువత ముందుండాలి

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త



డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో విద్యార్థులు యువత ముందుండాలని ఏసిపి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంధ సంస్థ బాధ్యుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో నడుస్తూ చదువుల్లో రాణిస్తూ, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే ఆలోచన చేయాలన్నారు. ఎక్కడైనా గంజాయి డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే తక్షణమే 1908కు కాల్ చేయాలన్నారు. లేదా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. తక్షణమే చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఎంఈఓ సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ నిర్మూలన పట్ల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంధ సంస్థ బాధ్యులు బెజ్జంకి ప్రభాకర్, సంస్థ సభ్యులు రాముసేవక్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఎల్ రమేష్, బుచ్చి రాములు, ఉమామహేశ్వర్, భిక్షపతి, రమేష్, పి. రమేష్, ఆబిధ, శైలజ, సుకన్య, గోపాల్ రావు, రాంబాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సునీత నియామకం

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నర్సంపేట పట్టణానికి చెందిన గనిగంటి సునీతను నియమించినట్లు జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని మహిళా విభాగంలో గత కొన్నేళ్లుగా గునిగంటి సునీత యాక్టివ్ పర్సన్గా పనిచేస్తుండడంతో రాష్ట్ర నాయకత్వానికి సిఫారసు చేయడంతో వారి అప్రూవల్ మేరకు నియామక పత్రాన్ని అందిస్తున్నట్లు పార్వతమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో సునితకు నియామక పత్రాన్ని అందించినట్లు పార్వతమ్మ వివరించారు. ఈ సందర్భంగా గునిగంటి సునీత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సునీత పేర్కొన్నారు.



## రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**-ఎంసిపిఐయు డిమాండ్**

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించాలని ఎంసిపిఐయు పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం నర్సంపేట తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి రెండు తప్ప మిగతా హామీలు ఏవి కూడా అమలు కావడం లేదన్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న క్రమంలో గ్రామాల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక హక్కులపై గత పాలకుల వలె నిర్భంధాలు తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెపుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకుడు కర్నె సాంబయ్య, జన్ను విజయ, దోమ్మాటి విమల, గొడిశాల లక్ష్మి, సోలంకి భాగ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్డి సూపర్వైజర్గా ప్రొఫెసర్ మల్లం నవీన్ ఎంపిక

నర్సంపేట, జూన 28, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్కి కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో పీహెచ్డీ గైడ్ షిప్ను అందించారు. వీరు ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా కొనసాగుతున్నారు. కాకతీయ యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ కే. ప్రతాప రెడ్డి, రిజిస్ట్రార్, ఆర్ట్స్ డీన్ వీరిని ఈ సందర్భంగా అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం నుండి స్టేట్ లెవెల్ బెస్ట్ టీచర్ అవార్డును, ఎల్టాయి నుండి నేషనల్ లెవెల్ బెస్ట్ టీచర్ అప్రిసియేషన్ అందుకుని, వివిధ నేషనల్ మరియు ఇంటర్నేషనల్ సెమినార్లలో దాదాపు 59 పరిశోధన పత్రాలను, వివిధ జర్నల్ మరియు పుస్తకాలలో దాదాపు 30 వ్యాసాలను ఇప్పటివరకు వీరు సమర్పించారు. ఈ



సందర్భంగా జరిపిన సమావేశంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు ప్రొఫెసర్ మల్లం నవీన్ని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా పరిశోధనలు చేసే విద్యార్థులకు మెంటారుగా, సూపర్వైజర్గా తన యొక్క విద్యార్థులు పరిశోధన గ్రంథం సమర్పించడంలో తగు సలహాలు సూచనలు ఇస్తూ పరిశోధన విద్యార్థుల యొక్క అత్యున్నత డిగ్రీ(పీహెచ్డీ పట్టా) పొందడంలో పారదర్శంగా, నిజాయితీగా నాణ్యమైన పరిశోధనలు రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కే. ప్రతాప రెడ్డికి, రిజిస్టర్, ఆర్ట్స్ డీన్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్కి ఉన్నత గౌరవం దక్కడంతో కళాశాల యొక్క కీర్తి మరో మైలురాయి దాటినట్టు అధ్యాపక మిత్రులు సిబ్బంది, విద్యార్థులు సంతోషాన్ని ప్రకటించారు.

## ఎంఆర్పిఎస్ నూతన గ్రామ కమిటి ఎన్నిక

నల్లబెల్లి, జూన్ 28, ప్రభాతవార్త



ఎంఆర్పిఎస్ నల్లబెల్లి నూతన గ్రామ కమిటిని జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. నల్లబెల్లి గ్రామ కమిటి అధ్యక్షులుగా పరికి పవన్మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కోడూరి సిద్దు, ఉపాధ్యక్షులుగా కనకం శ్రీకాంత్, కార్యదర్శిగా కనకం సునీల్, సహాయ కార్యదర్శిగా పరికి శ్రీనుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంఆర్పిఎస్ మండల నాయకులు పరికి కోర్నెల్ మాదిగ, మనుగొండ ప్రసాద్, సీనియర్ నాయకులు పరికి రత్నం, నాగెల్లి ప్రకాష్, జన్ను జయరాజు, మండల మాజీ అధ్యక్షులు నాగెల్లి అనిల్, గ్రామ మాజీ అధ్యక్షులు మనుగొండ సూర్యపవన్, నాయకులు పొడేటి కిషోర్, కొడూరి ప్రదీప్, బొట్ల దయాకర్, మండల అధ్యక్షులుగా బొమ్మకంటి అనిల్, కనకం తరుణ్, నాగెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

*భూపాలపల్లి, జూన్ 28, ప్రభాతవార్త*

సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మహాత్మా జ్యోతిరావ్ ఫూలే ప్రజా భవన్ లో శనివారం మృత కుటుంబానికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ ఫూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెండ్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెండ్రి రంజిత్ కుమార్కు స్టేట్ బ్యాంక్ ఆఫ్



ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ.1.2 కోట్ల ప్రమాద బీమా కింద చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్ ఎండీ వినీలా, ఎస్ బీ ఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యకు పెద్దపీట

*టేకుమట్ల జూన్ 28 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్య, వైద్యకు పెద్దపీట వేసిందని. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామ శివారులో గల కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలోరూ .2.30 లక్షలతో అదనపు తరగతి గదులను శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కలిసి ప్రారంభించారు. అనంతరం ఎస్ఓ స్వప్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధ్యాయ నియామకాలు ఏడాదిలో 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్షయాలను ఎంచుకొని పట్టుదలతో చదువుకొని తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. జిల్లా అదన కలెక్టర్, టేకుమట్ల తాసిల్దార్ విజయలక్ష్మి ్మ, ఎంపీడీవో అనిత, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపీ ఓ సురేష్ కస్తూరి గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయినిలు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

*భూపాలపల్లి,జూన్ 28, ప్రభాతవార్త*



భూపాలపల్లి మంజూరునగర్ లోని పాత కలెక్టర్ గారి కార్యాలయ ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అదనపు తరగతి గదులను శనివారం ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష ్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామన్నారు. విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని పట్టుదలతో చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు...

**ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం**

ఎమ్మెల్యే జీఎస్సార్ శనివారం సాయంత్రం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు రెడ్డి కాలనీలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వార్డులు 19వ వార్డు రెడ్డికాలనీ వాసులను ఆదర్శంగా తీసుకుని అన్ని వార్డుల్లో దొంగతనాలు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు కాలనీవాసులు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

## కేటీకే 1వ గని లో మాస్టర్ల బాగోతం

*భూపాలపల్లి, జూన్ 28, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1వ గని లో మాస్టర్ల విషయంలో అక్రమాలు జరిగినట్లు ఇటీవల బయటపడింది. గనికి చెందిన అధికారులు ఇష్టారాజ్యంగా ఉద్యోగులు, కార్మికులు హాజరు కాకుండా మాస్టర్లు, ఓటి లు వేసి సొ మ్ము చేసుకున్నట్లు సింగరేణి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఒకటవ గనిలో రికార్డులను పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ అక్రమ మాస్టర్ల దందాలో గని మేనేజర్, సేఫ్టీ ఆఫీసర్, ఆఫీసు సూపరెండెంట్ కు ప్రమేయం ఉన్నట్లు కార్మికులు ఆరోపణలు చేస్తున్నారు. అత్యవసర సమయంలో విధులకు రాకుంటే తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు, వారు మాత్రం అక్రమాలకు పాల్పడి హాజరు గాని కార్మికులు ఉద్యోగుల పేర్లతో మాస్టర్లు వేసి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని న కార్మికులు కోరుతున్నారు.

## మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి

### గణేష్ కు పలువురు నేతల ఘన నివాళులు

*టేకుమట్ల జూన్ 28 ప్రభాతవార్త:*



మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి జిల్లాలో మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో ఈనెల 18న మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం ఆయన స్వగ్రామం అయిన వెలిశాలలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభకు పలువురు నేతలు హాజరై ఘనంగా నివాళులర్పించారు. మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి ఆలియాస్ గణేష్!! ఉదయ్ సంస్మరణ సభ నిర్వహిస్తున్నారని విషయం తెలుసుకున్న మాజీ శాసనసభాపతి, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కుమార్, మాజీ నక్సలైట్లు, బంధుమిత్రుల కమిటీ సభ్యులు, విప్లవకవులు, కళాకారులు, కామ్రేడ్ గణేష్ తో కలిసి పని చేసిన వివిధ రాష్ట్రాల సానుభూతిపరులు గణేష్ ఆత్మబంధువులు గణేష్ చిత్రపటం ఎర్రని పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభ ప్రాంగణంలో మాజీ మావోయిస్టులు, కవులు కళాకారులు విప్లవ గేయాలు ఆలపిస్తూ, కామ్రేడ్ గాజుల రవి అలియాస్ గణేష్ ను స్మరించుకుంటూ ఆయన జ్ఞాపకాలను గుర్తు చేశారు. సభా ప్రాంగణంలో మావోయిస్టు పార్టీలో పనిచేసే అమరులైన వారి కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు, రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. అమరులైన పలువురి కుటుంబ సభ్యులను మాజీ మావోయిస్టు, టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ !! ఐతు దగ్గరకు తీసుకుని, మీ బిడ్డలు అమరులైనంతమాత్రాన మీరు అధైర్య పడద్దని నేను ఉన్నానని చెప్పి వారిని ఓదార్చారు. కామ్రేడ్ రవన్న సంస్మరణ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే కాక ఆంధ్రప్రదేశ్,ఒరిస్సా,ఛత్తీస్గడ్ మహారాష్ట్ర నుండి అశేష జనవాహిని తరలివచ్చి ఘన నివాళులు అర్పించారు.



## మృతుల కుటుంబాలను పరమర్శించిన ఎమ్మెల్సీ మధుసూదనా చారి

*చిట్యాల, జూన్ 28 ప్రభాతవార్త:*

మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి శనివారం పరామర్శించారు. మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన పందుల రామక్క, తిరుమలాపురం గ్రామానికి చెందిన మృతుడు కంచర్ల పోషాలు, రోడ్డు ప్రమాదంలో మృతి కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి ల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మరోసారి ఇచ్చారు. అనంతరం వేరువేరుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ జిల్లా, మండల నాయకులు చింతల రమేష్ ముదిరాజ్, పువ్వాటి హరికృష్ణ, కన్నె బోయిన అశోక్, కొత్త శ్రీనివాస్, చంద్రమోళి, బొంగో ని సమ్మయ్య, ఇజ్జి గిరి ఆనందం, ఎండి శంషుద్దీన్, కంచర్ల కుమారస్వామి, కానుగుల కొమరయ్య, గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, చక్రపాణి, లింకల రాజిరెడ్డి, గోపు బిక్షపతి, రవి, రంజిత్, వెంకన్న, పూర్ణ యాదవ్ నాయకులు, కార్యకర్తలు



# చంద్రబాబును విమర్శించేస్థాయి కవితకు లేదు

-జిల్లా టిడిపి పార్లమెంట్ కన్వీనర్ రామచందర్‌రావు



మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితకు లేదని మహబూబాబాద్ టిడిపి పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలంగాణకు కేసీఆర్, ఆంధ్రాకు జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో గోదావరి మిగులు జలాల గురించి చర్చలు జరిగాయని, వృధాగా సముద్రంలో కలుస్తున్న 3వేల టిఎంసిల నీరు వినియోగం గురించి చేసుకున్న ఒప్పందాన్నే ఇప్పుడు సిఎం చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల్లో తన ఉనికిని కాపాడుకోవడం కోసమే ఎమ్మెల్సీ కవిత ఆంధ్రా ముఖ్యమంత్రి చంద్రబాబుపై అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. చంద్రబాబు బనకచర్ల విషయంలో రెండు రాష్ట్రాల హక్కులకు భంగం కలుగకుండా చూస్తున్నారని అన్నారు. తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని రెండు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబును విమర్శిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు చూస్తూఊరుకోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సుతారపు వెంకటనారాయణ, టిడిపి మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్ వ్యాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఆర్థిక సంస్కరణల పితామహునికి ఘననివాళి



బయ్యారం,జూన్28,ప్రభాతవార్త: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవీ నర్సింహరావు జయంతి సందర్భంగా బయ్యారం కాంగ్రెస్ నాయకులు, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవీ నర్సింహరావు సేవలను గుర్తుచేసుకున్నారు. బహుభాషా కోవిదునిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహునిగా వారు దేశానికి చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వారు చేసిన సంస్కరణవాద పరిపాలన నేటికి ఆదర్శనీయమని కొనియాడారు. విద్యావ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు

మహబూబాబాద్ టౌన్,జూన్28,ప్రభాతవార్త:



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 27వ వార్డు పరిధిలో నిమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెన్న సీతారాములు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోశారు. ఈ సందర్భంగా గుగులోతు వెంకట్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొటిగా అమలు చేస్తుందన్నారు. గృహజ్యోతి కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రైతుబంధు ఇలా ఇచ్చిన హామిలన్నింటిని అమలు చేస్తుందన్నారు. త్వరలో మహిళలకు రూ.2500 ఆర్థికసాయం హామిని కూడా నెరవేర్చబోతునట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చారి, నిమ్మల శ్రీనివాస్, సూరిబాబు, నాగేశ్వరరావు, చెన్నూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైలును సందర్శించిన జిల్లా జడ్జి

-మహ్మద్ అబ్దుల్ రఫి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఉన్న సబ్‌జైల్‌ను జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలను జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా జడ్జి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగి జైలు జీవితాన్ని తమ భవిష్యత్తుకు సోపానంగా మార్చుకోవాలని, భవిష్యత్తులో ఇదే చివరి జైలుజీవితం కావాలని అన్నారు. అదేవిధంగా ఉచిత న్యాయసహాయం, లోక్‌అదాలత్, శిక్ష తగ్గింపు తదితర అంశాల గురించి ఖైదీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జైలర్ బిక్షపతి, అదనపు డిప్యూటి జైలర్ సదా నిరంజన్, హెడ్‌వార్డర్ ఖాజా ఖలీలుద్దిన్, వార్డర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికల సేవాసదనాన్ని సందర్శించిన

-జిల్లా న్యాయసేవాదికార సంస్థ సెక్రటరీ శాలిని షాకెల్లి

మహబూబాబాద్ టౌన్,జూన్28,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని బాలికల సేవాసదనాన్ని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ శాలిని షాకెల్లి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న పిల్లలతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పిల్లలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్,జూన్28,ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా స్వయంగా సీఐ మహేందర్‌రెడ్డి తన సిబ్బందితో కలసి టౌన్ పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శుభ్రతను పాటించాలని, తమ ఇంటితో పాటు చుట్టుప్రక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అప్పుడే వ్యాదులు దరిచేరవన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను పెంచి ప్రకృతిని కాపాడాలని, పచ్చదనంతో కూడిన ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. మీ చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తచెదారం ఉండడం వలన అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

చిన్నగూడూరు,జూన్28,ప్రభాతవార్త:



యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని షీ టీం ఎస్సై సునంద, చిన్నగూడూరు ఎస్సై ప్రవీణ్‌కుమార్‌లు అన్నారు. శనివారం మండలంలోని జయ్యా రం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలు తమ వ్యక్తిగత వివరాలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేయవద్దని, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాబృందంచే అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయాలి

మరిపెడ,జూన్28,ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో ప్రజాసంఘాల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరిపెడ మండలంలోని 48గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామిలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇల్లు ఒక గ్యారెంటీ అని గుర్తుచేశారు. ముగ్గులు పోయిన ఇల్లకు వెంటనే ముగ్గులు పోసి పనులు ప్రారంభించాలని, నిర్మాణంలో ఉన్న ఇళ్లకు మొదటి విడుత బిల్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు 500నుండి600గజాల వరకు మాత్రమే నిర్మించాలని ఆంక్షలు విదించడం సరికాదన్నారు. అదేవిధంగా తక్షణమే రెండవ విడత బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాణాల రాజన్న, జిన్న లచ్చన్న, రాజశేఖర్, రమేష్, ఉప్పలయ్య, మమత, ఎల్లమ్మ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా సురేష్‌నాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్28,ప్రభాతవార్త: సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాలోతు సురేష్‌నాయక్ నియామకం అయ్యారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన రాష్ట్ర మహాసభలో సేవాలాల్ సేన రాష్ట్ర నూతన కమిటీ నియామకంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్‌నాయక్ ఈ మహాసభలో మాలోతు సురేష్‌నాయక్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. సేవాలాల్ సేన బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు.



# మోహన్‌రావు చేసిన సహకారం ఎప్పటికి మరిచిపోలేం

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



*చెన్నారావుపేట, జూన్ 28, ప్రభాతవార్త*

పారిశ్రామిక వేత్త స్వర్గీయ దొడ్డ మోహన్‌రావు నర్సంపేట ప్రాంత అభివృద్ధికి చేసిన సహకారం ఎప్పటికి మరిచిపోలేమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న దొడ్డ మోహన్‌రావు ఇటీవలే హఠన్మారణం చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన సంతాప సభ స్వగ్రామం లింగగిరి గ్రామంలో శనివారం ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సంతాప సభలో పాల్గొన్నారు. ఈ సంతాప సభలో ముఖ్య అతిగా పాల్గొన్న పెద్ది మాట్లాడుతూ ఎలాంటి స్వార్ధ్యం లేకుండా మోహన్‌రావు అన్ని వర్గాల పేద ప్రజలకు సహకరించారన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా పర్యావరణం పెంచుతూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించాడన్నారు. రైతుల సంక్షేమం కోసం చెరువుల అభివృద్ధి, వైద్యరంగం కోసం కృషి చేశాడన్నారు. అంతేగాక కోవిడ్ ప్రమాదకర సమయంలో ఎంతో మంది బాధిత కుటుంబాలను ఆదుకున్నాడన్నారు. అలాంటి వ్యక్తి లేకపోవడం ఎంతో విచారకరమని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుంటి రజినికిషన్, బిఆర్ఎస్ మండల ఇంచార్జి బాల్నె వెంకన్న, మాజీ జడ్పిటిసి పత్తినాయక్, కొండవీటి ప్రదీప్‌కుమార్, మల్లయ్య, కుమార స్వామి, విజయరామరాజు, అమ్మ రాజేష్, పరకాల రాజన్న, మెడబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ మండలంలో ఆర్ఎంపిల ఆజమాయిషీపై అధికారుల మౌనం

- నిర్లక్ష్య వైద్యంవల్ల లగ్గోని శేఖర్ మృతి,బాధిత కుటుంబ కన్నీటి విన్నపం
- మండలంలోని అన్ని ప్రైవేట్ వైద్య కేంద్రాలపై తనిఖీలు చేపట్టాలి
- అర్హతలేని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి
- అధికారులు మౌనం వీడాలి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

*గట్టుప్పల్,28జూన్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలంలో అర్హతలేని ఆర్ఎంపి వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇదే



నిర్లక్ష్యం కారణంగా ఇటీవల లగ్గోని శేఖర్ అనే వ్యక్తి మృతి చెందడం కలకలం రేపుతోంది. అయినప్పటికీ ఇప్పటివరకు అధికారులనుంచి ఎటువంటి చర్యలు లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.

వివరాల్లోకి వెళితే..జూన్ 2వ తేదీన ఛాతిలో నొప్పితో లగ్గోని శేఖర్ అనే వ్యక్తి బాధపడుతూ ఉండగా,కుటుంబ సభ్యులు గట్టుప్పల్‌లోని ఆర్ఎంపి డాక్టర్ పురుషోత్తం వద్దకు తీసుకెళ్లారు. డాక్టర్ సిరప్,టాబ్లెట్లు ఇచ్చారు.మందులు వేసుకున్న కొద్దిసేపటిలోనే శేఖర్ ఆరోగ్యం మరింత క్షీణించగా,మళ్లీ అదే హాస్పిటల్‌కు తీసుకెళ్లిన సమయంలో అక్కడే ప్రాణాలు విడిచారు.అయినప్పటికీ ఇంకా బతికే ఉన్నాడంటూ చౌటుప్పల్ ఆసుపత్రికి తరలించాలని పురుషోత్తం సూచించాడు.కానీ అక్కడికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి గంట క్రితమే మృతి చెందినట్లు ధృవీకరించారు.హార్ట్‌ఎటాక్ కారణమని నిర్ధారించారు.శేఖర్ భార్య లగ్గోని సంజూత నల్లగొండ కలెక్టర్‌కు,జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.తన భర్త ఆర్ఎంపి డాక్టర్ నిర్లక్ష్య వైద్యం వల్లనే మృతి చెందాడని,ఇద్దరుపిల్లలతో తాను అనాథ అయ్యానని కన్నీటి పర్యంతం అయ్యారు.కాగా ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంతో డబ్బులకు లాలూచిపడి వాస్తవాలను దాచే ప్రయత్నం చేస్తున్నట్లుగా అనిపిస్తోంది,మాకు



న్యాయం కావాలని ఆమె విన్నవించారు.

**ప్రజల్లో ఆగ్రహం,అధికారుల తీరుపై అసంతృప్తి:**



గట్టుప్పల్ మండలంలో " పిట్టకింత బెల్లం-నాకింత బెల్లం" అనే వ్యంగ్య పదం స్థానిక అధికారులతీరుపై పెరిగిన అసంతృప్తిని ప్రతిబింబిస్తుంది.ప్రజల ఆరోగ్యాన్ని ఖాతరుకు గురిచేస్తూ,అధికారులమాత్రం మూగబోయే తీరుకు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక యువజనసంఘాలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపడతామంటున్నారు."ప్రాణాలపై కోతిచేతిలో ఉల్లిపెట్టినట్లే ఇది" అంటూ మండిపడుతున్నారు. అయితే ఇప్పటికే ఒక ప్రాణం పోయిన తరువాతనైనా స్పందించకపోవడం బాధాకరమని ప్రజలు అంటున్నారు.అర్హతలేని వైద్యం-అధికారుల మౌనం,బాధితుల కన్నీళ్లు ఇవన్నీ కలిసి గట్టుప్పల్ మండలంలో ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభానికి సంకేతాలు.ప్రజల ప్రాణాలు పోకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.ప్రజల ఆరోగ్యం రాజకీయాలకంటే మిన్న అన్న విషయాన్ని అధికారులు గుర్తించాలి.సంబంధిత అధికారులు వెంటనే ఆర్ఎంపి వైద్యునిపై చర్యలు తీసుకుని ,తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## ఇరాన్, పాలస్తీనా దేశాలపై అమెరికా సామ్రాజ్యవాద దేశాల దాడులు సరికాదు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 28 ప్రభాతవార్త*

ఇరాన్, పాలస్తీనా దేశాలపై ఇజ్రాయిల్, అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలు దాడులు చేసి అమాయకులైన ప్రజలను చంపటం సరైన విధానం కాదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్ట ణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద విధానాలతో ప్రపంచ దేశాలపై పెత్తనం చేస్తూ తమ మాట వినని దేశాలపై ఆంక్ష లు, దాడులు చేయడం ప్రపంచ శాంతికి విఘాతం కలిగించడమేనని అన్నారు. అమాయకమైన పాలస్తీనా ప్రజలను బాంబుదాడులతో అమానవీయంగా చంపడం



బాధాకరమన్నారు. భారతదేశంలో కాశ్మీర్ పహల్గాంలో జరిగిన దాడి పూర్తిగా భద్రతా వైఫల్యమే అన్నారు. పహల్గాం దాడిలో చనిపోయిన బాధి త కుటుంబాలను పరామ ర్శించ కపోవడం నరేంద్ర మోడీకి కాశ్మీర్ ప్రజలపై ఉన్న నిజమైన ప్రేమ తెలుసుకోవ చ్చన్నారు. భారత్..పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే ప్రకటిస్తున్నా నరేంద్ర మోడీ స్పందించడం లేదన్నారు. మావోయి స్టులతో చర్చలు జరపకుండా అడవులలో నరమేధం సృష్టించడం కేంద్రానికి తగదన్నారు. కేంద్రం వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివే యాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,పోసనబోయిన హుస్సేన్,శీలం శ్రీను,తుమ్మకొమ్ము యోనా,రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు,తురక వీరయ్య, నర్సింగ్ లింగమ్మ,రేపాకుల వీరస్వామి, మీసాల వీరబాబు, త్రివేణి, శంభయ్య,పాశం వీరబాబు, చింతకాయల పర్వతాలు, గణపవరపు శ్రీను, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య,ఇంటి తిరపయ్య,వంగ వెంకటి, సావిత్రి,కిశోర్, గోవిందు,బాణోతు వెంకటేశ్వర్లు పాల్గొ న్నారు.

# తొర్రూరు వార్త

## డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలి : సిపిఎం

*నెల్లికుదురు,జూన్ 28, ప్రభాతవార్త*



మండల కేంద్రం నెల్లికుదురులోని పిఎచ్‌సీలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని వివిధ గ్రామాల్లో డయాలసిస్‌కు గురైన డయాలసిస్ బాధితులు అనేకమంది ఉన్నారని,వీరు రెండు రోజులకోసారి జిల్లా కేంద్రానికి వెళ్ళాలంటే రవాణా ఖర్చులతో కూడిన సమస్యగా మారిందన్నారు.డయాలసిస్ రోగులకు పెన్షన్‌ను ఇవ్వడం పట్ల ప్రభుత్వ తీరును అభినందిస్తున్నామన్నారు.స్థానిక ఎంపి,ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువచూపి మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

## స్టార్టర్-మోటారుపైపుల ధ్వంసంలో పలువురిపై కేసునమోదు

*జనగామ టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :*

అక్రమంగా ఒకరి భూమిలోకి ప్రవేశించి వారికి చెందిన బావికి చెందిన స్టార్టర్, ఫీజులు, మోటారుపైపులు ధ్వంసంచేసిన సంఘటనలో పలువురిపై కేసునమోదు చేసినట్లు జనగామ పోలీసులు శనివారం తెలిపారు. బాధితుడు జనగామ మండలం పెంబర్తి నివాసి బండనర్సయ్య పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు జనగామ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..జనగామ మండలం పెంబర్తి గ్రామంలో బండ రాజయ్య అనే వ్యక్తికి చెందిన భూమిని బండ నర్సయ్య అనే వ్యక్తికి అమ్మి రిజిస్ట్రేషన్ చేసి తిరిగి నర్సయ్య భూమిలోకి బండ రాజయ్య అతడి ఇద్దరు కుమారులతోపాటు ఒంటెల కేశవరెడ్డి, సత్యేంద్ర కొమురయ్య, చెరుకూరి కనకరాజు అక్రమంగా ప్రవేశించడమే కాకుండా నర్సయ్య బావికి చెందిన స్టార్టర్, ఫీజులు, మోటారుకు సంబంధించిన పైపులను ధ్వంసం చేయడంతో రూ.70వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడి ఫిర్యాదు మేరకు వారిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జనగామ పోలీసులు తెలిపారు.

## మొక్కలను నాటి.. వాటిని సంరక్షి ంచాలి

*హుజూర్ నగర్ రూరల్, జూన్ 28 , ప్రభాతవార్త*

అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా శనివారం లింగగిరిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల శ్రీనివాసపురం గ్రామంలోని గోడౌన్ నందు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సువర్చల పద్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పరిధిలో గల అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలోని శాఖల్లో హరిత హారాన్నీ నిర్వహించి,వన సంరక్షణ చేయాలని కోరారు.ప్రతి ఒక్కరు మొక్కలను నాటి.. వాటిని సంరక్షి ంచాలి కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కట్ట గోపాల్ రావు,అసిస్టెంట్ రిజిస్టర్ రాంబాయి,అంజయ్య,ఆడిటర్ సంధ్యారాణి,రవికుమార్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

*గరిడేపల్లి, జూన్ 28, ప్రభాతవార్త :*

అంతర్జాతీయ పేదల దినోత్సవం పురస్కరించుకొని గరిడేపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శనివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సభ్యులు రిటైర్డ్ హెడ్ మాస్టర్ చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సహకారంతో 1800 రూపాయలు తో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమాజంలోని నిరుపేద కుటుంబాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు చదవడం రాయడం ఇంగ్లీషు భాషను ధారాళంగా చదవడం నేర్చుకోవాలని సూచించారు.

## ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి కి ఘనంగా వీడ్కోలు సన్మానం

*కొత్తగూడ జూన్ 28 ప్రభాత వార్త*

ఈ నెల 30 న పదవి విరమణ చేయనున్న గిరిజన బాలికల సంక్షేమ ఉన్నత పాఠశాలలో ప్యానల్ గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి వేలాది మంది ఆదివాసీ గిరిజన విద్యార్థి నీ విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి అనేక మందిని ప్రయోజకులుగా తీర్చి దిద్దిన విద్యా వేత్త,మృధుస్వభావి,నిఘర్వి శ్రీ కొమ్మిడి రవీందర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా శనివారం అంగరంగ వైభవోపేతంగా .ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, తోట ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘ నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, వివిధ పార్టీ ల రాజకీయ నాయకులు శాలవా కప్పి పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆచార పూరిత మైన చారిత్రక చిత్రటాన్ని బహుకరించడం జరిగింది.వీరి సేవలు ఏజెన్సీ ప్రాంత గిర్జన గిర్జనేతర వర్గాల పిల్లలకు



ఎంతగనో ఉపయోగం అయినాయని అయన శక్తి యూక్తులను నేటి తరం ఉపాధ్యాయులు అలవర్చుకొని,మళ్ళీ తరం విద్యార్థిని,విద్యార్థులకు బాసటగా నిలవాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి,మండల అధ్యక్షలు ఈక విజయకుమార్, ఏ టి ఎఫ్ జిల్లా నాయకులు గోగ్గల సత్యం పాటు వేలిబెల్లి జిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడబోయిన పాపయ్య, చుంచ,సారయ్య, గొగ్గల సూర్యనారాయణ, రవి, గిరిజన బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారయ్య , సాదిరెడ్డిపల్లి గిరిజన బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కల్తి శ్రీనివాస్ పాటు సిబ్బంది పాల్గొని వివిధ రూపాలలో ఘనంగా సన్మానించారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

*కేసముద్రం, జూన్ 28, ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని పిఎసిఎస్ వైస్ చైర్మన్‌లు అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్‌రెడ్డిలు అన్నారు. కేసముద్రంలోని రైతువేదిక భవనంలో పలువురు లబ్దిదారులకు చెక్కులు, మంజూరు పత్రాల పంపిణి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నిరుపేద కుటంబాలకు సొంతింటి కల నెరవేరాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందిస్తూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 50 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, 13 మంది లబిదారులకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక



సహాయ చెక్కులను అందజేసారు. అదేవిధంగా 100 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహసిల్దార్ వివేక్, రెవెన్యూ అధికారులు ఎండి మాజిద్, సౌజన్య, నాయకులు దస్రునాయక్, మల్సూర్, అయూబ్‌ఖాన్, యాదగిరి, సాంబయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెతురం తండా యువతకు క్రికెట్ కిట్ల పంపిణీ

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 28*

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జెతురం తండా గ్రామంలో.స్థానిక యూత్ అసోసియేషన్ కమిటీ నాయకులకు వారి వినతి మేరకు ఈ రోజు ఖిళీళిళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ ను పంపిణి చేసిన....ళీళిళి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారుఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ..పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ళీళిళి ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, పెరటి



యాదవ రెడ్డి, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రిస్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్సుర్ మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్, పార్టీ ముఖ్య నాయకులు నేతవత్ శ్రీధర్..తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో ప్రమోషన్స్

*జూన్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఎట్టకేలకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో ప్రమోషన్స్ ప్రక్రియ శనివారం మొదలైంది. గత కొంతకాలంగా వరంగల్ రీజియన్ లో కండక్టర్ నుండి ఎడిసి ప్రమోషన్స్ మరియు ఎడిసి, కంట్రోలర్ ల నుండి టిఐ 3, డిసి ప్రమోషన్స్ ప్రక్రియ కరీంనగర్ జోన్ డిప్యూటీ సిపిఎం సెలవులలో ఉండడంతో జాప్యం జరిగి స్తబ్దతగా ఉంది. సెలవుల నుండి డిప్యూటీ సిపిఎం విధుల్లో జాయిన్ అవ్వడంతో ప్రక్రియ మొదలైంది. శనివారం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో 16 మంది ఏడిసి, కంట్రోలర్లకు టీఐ 3, డిసి ప్రమోషన్స్ ఇచ్చినట్లు రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఇటీవల కొంతమంది కార్మికులు 33 సంవత్సరాలు దాటిన ప్రమోషన్స్ లేవని, ప్రమోషన్స్ ఇవ్వాలని బస్ భవన్ నుండి సర్క్యులర్ వచ్చినా జాప్యం జరుగుతుందని తమ అసంతృప్తిని వార్త దినపత్రిక కు తెలియజేయడంతో ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో 33 సంవత్సరాలు దాటిన ప్రమోషన్స్ లేక మోషన్స్ అనే హెడ్డింగ్ తో వార్త ప్రతినిధి రాసిన వార్తకు స్పందించిన ఆర్టీసీ అధికారులు శనివారం ప్రమోషన్స్ ప్రక్రియ మొదలుపెట్టి టి ఐ 3, డిసి పోస్టుల ను ఫిలప్ చేయడంతో ప్రమోషన్స్ పొందిన ఏడీసీలు కంట్రోలర్లు తమ సంతోషాన్ని స్థానిక ప్రభాతవార్తా కు తెలియజేశారు. అలాగే మంగళవారం నుండి కండక్టర్స్ డ్రైవర్స్ మెకానిక్ ల నుండి ఎడిసి, కంట్రోలర్ ల ప్రమోషన్స్ ప్రక్రియ మొదలవుతుందని ఆర్టీసీ అధికారులు ప్రభాతవార్తకు తెలియజేశారు.

### మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసిన మాల మహానాడు నేతలు

*బీబీనగర్, జూన్ 28 ప్రభాతవార్త*

:రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.సన్మానించారు.

### గబ్బెట బాబును పరామర్శించిన నాయకులు

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 28*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రేడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుఈ రోజు రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు గారు గత కొద్దిరోజుల క్రితం హైదరాబాదులో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, మండల పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,ఆకుల సురేందర్ రావు,పెండ్లి మహేందర్ రేడ్డి,గోవర్ధన్ రేడ్డి,ముద్రబోయిన వెంక్కన్న,ఇంగందుల మురళి,వెంకట్ రేడ్డి,మచ్చ కుమారస్వామి,ఎండీ నయీమ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐ రేడ్డి ఎల్లా రేడ్డి,చెవ్వ కాశినాథం,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వార్తా" కథనం తో ఆర్టీసీలో ప్రమోషన్స్

*జూన్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఎట్టకేలకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో ప్రమోషన్స్ ప్రక్రియ శనివారం మొదలైంది. గత కొంతకాలంగా వరంగల్ రీజియన్ లో కండక్టర్ నుండి ఎడిసి ప్రమోషన్స్ మరియు ఎడిసి, కంట్రోలర్ ల నుండి టిఐ 3, డిసి ప్రమోషన్స్ ప్రక్రియ కరీంనగర్ జోన్ డిప్యూటీ సిపిఎం సెలవులలో ఉండడంతో జాప్యం జరిగి స్తబ్దతగా ఉంది. సెలవుల నుండి డిప్యూటీ సిపిఎం విధుల్లో జాయిన్ అవ్వడంతో ప్రక్రియ మొదలైంది. శనివారం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో 16 మంది ఏడిసి, కంట్రోలర్లకు టీఐ 3, డిసి ప్రమోషన్స్ ఇచ్చినట్లు రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఇటీవల కొంతమంది కార్మికులు 33 సంవత్సరాలు దాటిన ప్రమోషన్స్ లేవని, కు తెలియజేయడంతో ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో 33 సంవత్సరాలు దాటిన ప్రమోషన్స్ లేక మోషన్స్ అనే హెడ్డింగ్ తో వార్త ప్రతినిధి రాసిన వార్తకు స్పందించిన ఆర్టీసీ అధికారులు శనివారం ప్రమోషన్స్ ప్రక్రియ మొదలుపెట్టి టి ఐ 3, డిసి పోస్టుల ను ఫిలప్ చేయడంతో ప్రమోషన్స్ పొందిన ఏడీసీలు కంట్రోలర్లు తమ సంతోషాన్ని స్థానిక ప్రభాతవార్తా కు తెలియజేశారు. నుండి కండక్టర్స్ డ్రైవర్స్ మెకానిక్ ల నుండి ఎడిసి, కంట్రోలర్ ల ప్రమోషన్స్ ప్రక్రియ మొదలవుతుందని ఆర్టీసీ అధికారులు ప్రభాతవార్తకు తెలియజేశారు.




## కార్మికవర్గ పోరాట యోధుడు కృష్ణ

*గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త*



అమరుడు దుర్గంపూడి వెంకటకృష్ణ కార్మికవర్గ పోరాట యోధుడుగా పేరు తెచ్చుకున్నారని, ఉద్యమాలలో ఆయన లేని లోటు కనిపిస్తున్నదని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గూడూరులోని పార్టీ కార్యాలయంలో డివి కృష్ణ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈనెల 26 నుండి 29 వరకు డివి కృష్ణ వర్ధంతి సభలు నిర్వహించేందుకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 29న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వర్ధంతిసభకు తరలిరావాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వీడి ఉద్యమంలోకి వచ్చిన కృష్ణ ప్రజాపంథా యుద్ధ వ్యూహకర్తగా తన జీవితాంతం పని చేసాడన్నారు. అతివాద, మితవాద, అవకాశ వాదాలను ఎండగడుతూ ఆచరణాత్మక, నిర్మాణాత్మక పోరాటాలు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో ఈరెల్లి కొమురయ్య, పెద్దకాసు కొమురమల్లు, బ్రహ్మచారి, జితేందర్, ఎర్రబెల్లి రాజు, వీరన్న పాల్గొన్నారు.

## కాలేజీ హాస్టల్ సాధించే వరకు పోరాటం

*గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త*

గూడూరులో కాలేజి హాస్టల్ సాధించేవరకు డిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తన పోరాటాలను కొనసాగిస్తుందని ఆ సంఘం మండల ఇంచార్జి దేవేందర్ అన్నారు. గూడూరులో కాలేజి హాస్టల్ ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమకు లేఖలు రాసారని తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు గూడూరులో ఖచ్చితంగా ప్రభుత్వం కాలేజి హాస్టల్ ఏర్పాటు చేసేందుకు తమ సంఘం ద్వారా సమరశీల పోరాటాలు చేస్తామని అన్నారు. విద్యార్థుల అభ్యర్థనపై ప్రభుత్వం కూడా వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## ధర్తి అబా అభియాన్‌పై అవగాహన

*గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త*

కేంద్రప్రభుత్వనాకి సంబంధించిన ధర్తి అబా అభియాన్ కార్యక్రమంపై మండలంలోని పొనుగోడు, మట్టెవాడ గ్రామాల్లో శనివారం అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆయా గ్రామాలకు ప్రత్యేకాధికారులుగా నియామకమైన దారం శ్రీనివాస్, హంసావత్ శ్రీనివాస్‌లు శనివారం సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమం యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. గిరిజన గ్రామాలలో మౌళిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కొరకు ఈ అభియాన్ కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు వారు సమావేశాల్లో వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో పివి జయంతి

*కేసముద్రం, జూన్ 28, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రంలో మాజీ ప్రధాని పివి నర్సింహారావు జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డిలతో పాటు నాయకులు దస్రునాయక్, రావుల మురళి, కదిరె సురేందర్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, ఎండి అయూబ్‌ఖాన్, సిహెచ్ యాదగిరి, సాంబయ్య, వెంకన్న, రఫీఖాన్, పి వెంకట్‌రెడ్డి, సుధాకర్, కొమురయ్య, యాకుబ్, రషీద్‌ఖాన్, ఎలేందర్, రాంబాబు, కుమార్, ప్రభు, నేతాజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*


జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొతో కలసి మాట్లాడుతూ మండలాల వారిగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను, నివేదికలను పరిశీలిస్తూ ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషిచేయాలన్నారు. విద్యార్థులు వెనుకబడి ఉన్న అంశాల్లో వారిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎంఈవోలను తప్పనిసరిగా పాఠశాలలను సందర్శించాలన్నారు. ఆయా మండలాల ప్రత్యేక



అధికారులు పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వయోజన విద్యపై దృష్టిసారించి జిల్లాలో అక్షరాస్యతను పెంచాలన్నారు. వరుసగా గైర్హాజరవుతున్న విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సక్రమంగా పాఠశాలలకు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో విద్యార్థులకు అభ్యసన నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రణాళి కలు తయారుచేయాలన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం వేడిగా ఉండేలా చూడాలని, కిచెన్‌షెడ్ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవా లన్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచాలని అందుకు జిల్లా విద్యాశాఖ సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఇంటర్మీడియెట్ అధికారి మధార్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, డిసిజీఓ శ్రీరాములు, కెజిబివి ప్రత్యేక అధికారి విజయనిర్మల, ఆయా మండలాల ఎంఈవోలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన స్వీడన్ ప్రొఫెసర్

*(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)):*



మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం స్వీడన్ దేశానికి చెందిన ప్రొఫెసర్ లూయిస్ స్టేవా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో రామప్ప ఆలయం అద్భుతమైన కట్టడమని, ఆలయంలో అహ్లాదకరంగా ఉందని, రామప్ప ఆలయాన్ని సందర్శించడం అదృష్టమని, ఆలయ శిల్పకళా అద్భుతంగా ఉందని వారు కొనియాడారు. ఆలయ అందాలను, ప్రకృతి అందాలను వారి చరవాణిలో బంధించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులలో వేగం పెంచాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*(ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చిన్న కాళేశ్వరం పనులు ప్రగతిపై ఇరిగేషన్ , ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

## -జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి

*మహబూబాబాద్ టౌన్,జూన్28,(ప్రభాతవార్త):*

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం స్థానిక వికాస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ దేశ భవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేయాలన్నారు. మత్తుపదార్థాల వినియోగం సరదాగా మొదలైన వ్యసనంలా మారి వివరకు జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. మద్యం, డ్రగ్స్ మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. మత్తుపదార్థాలు వినియోగించడం




చట్టరీత్య నేరం అన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో పిల్లలను నిత్యం గమనించాలన్నారు. మత్తు అనే మహావిపత్తును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం సైతం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, నిత్యం పాఠశాల స్థాయి నుండి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా దూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వల్ల తలెత్తే నష్టాలపై సామాజిక, ప్రసార మాద్యమాలు, పత్రికల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లాలని సరైన చికిత్స అందిస్తే వివత్తు నుండి బయటపడే అవకాశం ఉందన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం లభించినట్లైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ బిక్కి నాగేశ్వరరావు, న్యాయవాదులు మోహన్, సురేష్‌లు పాల్గొన్నారు.

## వార్తా" కథనం తో ఆర్టీసీలో ప్రమోషన్స్

### 16 మంది ఉద్యోగులకు ఊరట

### నేటినుండి ఉద్యోగ ప్రమోషన్స్

### సంతోషంలో సీనియర్ ఉద్యోగులు

*ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఎట్టకేలకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో ప్రమోషన్స్ ప్రక్రియ శనివారం మొదలైంది. గత కొంతకాలంగా వరంగల్ రీజియన్ లో కండక్టర్ నుండి ఎడిసి ప్రమోషన్స్ మరియు ఎడిసి, కంట్రోలర్ ల నుండి టిఐ 3, డిసి ప్రమోషన్స్ ప్రక్రియ కరీంనగర్ జోన్ డిప్యూటీ సిపిఎం సెలవులలో ఉండడంతో జాప్యం జరిగి స్తబ్దతగా ఉంది. సెలవుల నుండి డిప్యూటీ సిపిఎం విధుల్లో జాయిన్ అవ్వడంతో ప్రక్రియ మొదలైంది. శనివారం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో 16 మంది ఏడిసి, కంట్రోలర్లకు టీఐ 3, డిసి ప్రమోషన్స్ ఇచ్చినట్లు రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఇటీవల కొంతమంది కార్మికులు 33 సంవత్సరాలు దాటిన ప్రమోషన్స్ లేవని, ప్రమోషన్స్ ఇవ్వాలని బస్ భవన్ నుండి సర్కులర్ వచ్చినా జాప్యం జరుగుతుందని తమ అసంతృప్తిని వార్త దినపత్రిక కు తెలియజేయడంతో ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో 33 సంవత్సరాలు దాటిన ప్రమోషన్స్ లేక మోషన్స్ అనే హెడ్డింగ్ తో వార్త ప్రతినిధి రాసిన వార్తకు స్పందించిన ఆర్టీసీ అధికారులు శనివారం ప్రమోషన్స్ ప్రక్రియ మొదలుపెట్టి టి ఐ 3, డిసి పోస్టుల ను ఫిలప్ చేయడంతో ప్రమోషన్స్ పొందిన ఏడీసీలు కంట్రోలర్లు తమ సంతోషాన్ని స్థానిక ప్రభాతవార్తా కు తెలియజేశారు. అలాగే మంగళవారం నుండి కండక్టర్స్ డ్రైవర్స్ మెకానిక్ ల నుండి ఎడిసి, కంట్రోలర్ ల ప్రమోషన్స్ ప్రక్రియ మొదలవుతుందని ఆర్టీసీ అధికారులు ప్రభాతవార్తకు తెలియజేశారు.

## మెడికల్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### - రాష్ట్ర వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మెడికల్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అదేవిధంగా మెడికల్ కళాశాల తరగతుల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ సర్వే సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం జాతీయ మెడికల్ కమిషన్ మార్గదర్శకాల మేరకు జిల్లాకు విచ్చేసిన వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ సర్వే సంగీత సత్యనారాయణ ఎం.సి.హెచ్.లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌లతో కలిసి సంబంధిత వైద్య, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలోని వైద్య సేవల నిర్వహణను అడిగితెలుసుకున్నారు. అదే విధంగా మెడికల్ కళాశాల తరగతుల నిర్వహణ, మెడికల్ కళాశాల నిర్మాణపు పనులతో పాటు వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల వసతుల కల్పనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సేవలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి మెడికల్ కళాశాల తరగతులను నిర్వహించాలన్నారు. అనంతరం మెడికల్ కళాశాలను సందర్శించి మ్యాపును పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాలల నోడల్ అధికారి మోహన్ దాస్, జనగామ మెడికల్ ప్రిన్సిపల్ గోపాల్‌రావు, జిల్లా వైద్యశాఖ అధికారి మల్లిఖార్జునరావు, ఇంజనీరింగ్ అధికారులు ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, డి.ఈ.లు రాజేందర్, రాజశేఖర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

